




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
సెప్టెంబరు 14, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


### దేశం గొప్ప నాయకుడ్ని
## కోల్పోయింది

ఏచూరి పేదల
కోసం పోరాడిన నేత..

ఆయన మరణాన్ని
జీర్ణించుకోలేకపోతున్నా: చంద్రబాబు



న్యూఢిల్లీ, సెప్టెంబరు 13 : పేద ప్రజల కోసం పోరాడిన వ్యక్తి సీతారాం ఏచూరి అని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఆయన చేసిన పోరాటాన్ని వాళ్లు శాశ్వతంగా గుర్తుపెట్టుకుంటారని చెప్పారు. సీపీఎం ప్రధాన కార్యదర్శి ఏచూరితో తనకు ఆత్మీయ అనుబంధం ఉందని తెలిపారు. అందుకే ఆయన్ను కడసారి చూసి, నివాళులు అర్పించేందుకు ఢిల్లీ వచ్చినట్లు చెప్పారు. చంద్రబాబు శుక్రవారమిక్కడ సీతారాం ఏచూరి భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఏచూరి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏచూరి మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నానన్నారు. 40 ఏళ్లుగా ఆయన్ను దగ్గరి నుంచి చూశానని, మంచి నాయకుడని చెప్పారు. ఎన్నో పోరాటాల్లో ఆయనతో కలిసి నడిచినట్లు తెలిపారు. ఒక సాధారణ కుటుంబంలో పుట్టిన సీతారాం అసాధారణ వ్యక్తిగా (మిగతా 2వ పేజీలో)




### ఆపదలో ఉన్నాం..
# ఆదుకోండి

- కేంద్రం ఎలాంటి షరతులు లేకుండా నిధులు ఇవ్వాలి
- రాష్ట్రం మునిగినా ఎన్డీఆర్ఎఫ్ నిధులు వాడుకోలేని స్థితి
- విపత్తు నిధులపై ఉన్న నిబంధనలను కేంద్రం సడలించాలి
- మున్నేరు ముప్పు నివారణకు రిటైనింగ్ వాల్ తప్పనిసరి
- నిర్మాణానికి కేంద్రం సహకరిస్తే మా వాటా నిధులిస్తాం
- వైపరీత్యాలపై హెచ్చరికల కోసం ఓ వ్యవస్థ ఉండాలి: సీఎం
- కేంద్ర బృందంతో భేటీ.. 10 వేల కోట్ల నష్టంపై నివేదిక

హైదరాబాద్, సెప్టెంబరు 13 : విపత్తుల నిధుల వినియోగానికి సంబంధించి అమల్లో ఉన్న కఠిన నిబంధనలను కేంద్ర ప్రభుత్వం సడలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్డీఆర్ఎఫలో రూ.1,350 కోట్లు అందుబాటులో ఉన్నా.. ప్రస్తుత నిబంధనల ప్రకారం రూపాయి కూడా వాడుకునే పరిస్థితి లేదని కేంద్ర బృందాలకు వివరించారు. కేంద్రం నిబంధనల ప్రకారం.. ఒక కిలోమీటరు రోడ్డు దెబ్బతింటే కేవలం రూ.లక్ష ఖర్చు చేయాలని నిర్ణయించారని, ఈ రేట్ల ప్రకారం తాత్కాలిక మరమ్మతులు కూడా చేయలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన తెలంగాణకు తక్షణమే ఆర్థికసాయం అందించాలని.. ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు ఎలాంటి షరతులు లేకుండా నిధులు విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో వరదల వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర అధికారుల బృందంతో శుక్రవారం సచివాలయంలో రేవంత్ సమావేశమయ్యారు. ఇటీవల కురిసన భారీ వర్షాల వల్ల రాష్ట్రంలో సంభవించిన అపార నష్టాన్ని కేంద్ర బృందాలకు ఆయన వివరించారు. ఇప్పటి వరకు వివిధ శాఖల నుంచి అందిన వివరాల ప్రకారం రూ.10,032 కోట్ల నష్టం జరిగిందని పేర్కొన్నారు. ఇది మధ్యంతర నివేదిక మాత్రమేనని, పూర్తి వివరాలు రావాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రంలో జరిగిన నష్టంతోపాటు ఇక్కడ అమల్లో ఉన్న ఎస్ఎసఆర్ రేట్ల వివరాలను కూడా కేంద్రానికి నివేదిస్తామన్నారు. వాటిని పరిశీలించి విపత్తు సాయం అందించాలని సీఎం కోరారు. వరదల వల్ల రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందని కేంద్ర బృందాలకు రేవంత్ వివరించారు. పంట పొలాల్లో బండరాళ్లు, కంకర, మట్టి మేటలు వేయడంతో రైతులు కోలుకోలేనంత నష్టపోయారని పేర్కొన్నారు. చాలా చోట్ల రహదారులు, రోడ్లు, కల్వర్టులు, చెరువులు కొట్టుకుపోవడంతో నష్టం ప్రాథమిక అంచనాలకు మించిపోయిందని వివరించారు. ఖమ్మం పట్టణంలో మున్నేరు వాగుతో ఉన్న వరద ముప్పును నివారించేందుకు రిటైనింగ్ వాల్ నిర్మించడమే శాశ్వత పరిష్కారం అని స్పష్టం చేశారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి కేంద్రం తగినన్ని నిధులు కేటాయించేలా చూడాలని అధికారులను కోరారు. రిటైనింగ్‌వాల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తనవంతు వాటాను భరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. రాకాసి తండా, సత్యనారాయణ తండాతోపాటు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న తండాల ప్రజలను సమీపంలోని సురక్షిత ప్రాంతాల్లో ఇళ్లను కేటాయిస్తామని.. నిర్మాణానికి అవసరమైన సహాయాన్ని కేంద్రం అందించాలని కోరారు. వరదలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించాక ఆదుకోవడం కన్నా ముందస్తు చర్యలతో నివారణ మార్గాలపై ఎక్కువ దృష్టిసారించాలని కేంద్ర బృందాలకు సీఎం సూచించారు. వర్షపాతం,

(మిగతా 2వ పేజీలో)



## హైడ్రా తీరు ఆందోళనకరం..

చట్టబద్ధత లోపించినట్టుంది
జీహెచ్ఎంసీ అధికారాలు

ఎలా బదలాయిస్తారు?: హైకోర్టు

వివరాలు సమర్పించాలని సర్కారుకు
ఆదేశం.. జీవోపై స్టేకు నిరాకరణ



## తెలుగు రాష్ట్రాలకు రెండు కొత్త వందేభారత్ రైళ్లు



### జైల్లో పెట్టి వేధించాలని
## చూశారు

- నా మనోధైర్యం వందరెట్లు పెరిగింది
- తీహార్ జైలు నుంచి విడుదలయిన కేజ్రీవాల్

2



# ఆగని రచ్చ

### కౌశిక్‌రెడ్డి, అరికెపూడి గాంధీ వివాదంతో ఉద్రిక్తత

- గాంధీ ఇంటికి వెళ్లేందుకు బీఆర్ఎస్ నేతల యత్నం
- హరీశ్, కౌశిక్, శంభీపూర్ రాజు సహా నేతల హౌస్ అరెస్టు
- జిల్లాల్లోనూ పెద్దఎత్తున బీఆర్ఎస్ నేతల గృహ నిర్బంధాలు
- చికిత్స కోసం పోలీసు భద్రత నడుమ ఆస్పత్రికి హరీశ్‌రావు
- ప్రాంతీయ విభేదాలు సృష్టికి కౌశిక్ యత్నం: గాంధీ
- ఆంధ్రా సెటిలర్లపై నాకు ఎంతో గౌరవం ఉంది
- నేను చేసిన వ్యాఖ్యలు గాంధీపై వ్యక్తిగతమైనవే: కౌశిక్‌రెడ్డి
- కౌశిక్‌రెడ్డిని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయాలి: దానం




శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మధ్య రాజుకున్న రగడ శుక్రవారం మరింత ఉద్రిక్తతకు దారితీసింది. వందలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి తాను గాంధీ ఇంటికి వెళతానని కౌశిక్‌రెడ్డి ప్రకటించడం, రాష్ట్ర వ్యాప్తంగా కార్యకర్తలు తరలి రావాలని పార్టీ నాయకత్వం పిలుపునిచ్చిన

మిగతా 2 లో

## తెలంగాణలో
### శాంతిభద్రతలు కరువు

ఉద్యమంలోనూ ఇంతటి నిర్బంధం ఎదుర్కోలే
మీడియాతో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



పదేళ్లపాటు శాంతి భద్రతల సమస్య రాకుండా బీఆర్ఎస్ పాలన సాగిందని.. కానీ ఇప్పడా పరిస్థితి లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుఅన్నారు. తెలంగ్గాణ ఉద్యమ సమయంలో కూడా ఇంతటి నిర్బంధం ఎదుర్కోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని నివాసంలో శుక్రవారం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనక్కి వెళ్తోందని.. శాంతిభద్రతలు క్షీణిస్తుండటంపై పెట్టుబడిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

హైదరాబాద్,సెప్టెంబర్ 13 : లా అండ్ ఆర్డర్ అదుపుతప్పడానికి సీఎం రేవంత్ రెడ్డి కారణమని విమర్శలు గుప్పించారు. 'శాంతి భద్రతలు అదుపు తప్పడానికి చేసిందంతా చేసి భాగ్యనగరం బ్రాండ్ ఇమేజ్ గురించి రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి బందోబస్తు ఇచ్చి దాడులు

మిగతా 2 లో



## పోర్ట్ బ్లెయిర్ ఇక శ్రీవిజయపురం

- పేరు మారుస్తూ కేంద్రం నిర్ణయం
- ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా

2



## ఉపాధ్యాయులను సన్మానించిన గీతాంజలి లయన్స్ క్లబ్

బాలాపూర్, వార్త మిర్రర్ : జాతీయఉపాధ్యాయ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఈరోజు జిల్లెలగూడ గీతాంజలి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ దీన దయాల్ నగర్ మండల ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులను శాలువలతో సన్మానించి గౌరవించడం జరిగింది. భారత రెండవ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమము నిర్వహిస్తునాము అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లెలగూడ గీతాంజలి లైన్స్ క్లబ్ ఫౌండర్ చైర్మన్ లయన్ సురసాని సుధాకర్ రెడ్డి, స్థానిక 16వ వార్డు డివిజన్ కార్పొరేటర్ లయన్ ఏనుగుల అనిల్ కుమార్ , ఫాస్ట్ ప్రెసిడెంట్ లయన్ డి. చంద్రశేఖర్ రెడ్డి స్వచ్ఛత చైర్మన్ లయన్ సాధు ప్రభాకర్ రెడ్డి , కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ దేవాలయం డైరెక్టర్ లయన్ మేకల యాదగిరి , మాజీ ప్రభుత్వ ఉపాధ్యాయులు మరియు విశ్రాంత ఉద్యోగి శ్రీ అంబరీష్ , పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి మంజుల, శ్రీమతి శశికళ మరియు పాష్ కాలనీ అంగన్వాడి ఉపాధ్యాయురాలు శ్రీమతి రుపా , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దాడి చేయించింది సీఎం, డీజీపీ కాదా?

పోలీసుల గౌరవాన్ని త గ్గించొద్దని... తాము సంయమనం పాటించామన్నారు. కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు చేయడానికి వెళ్తే అరెస్టు చేసి.. మహబూబ్‌నగర్ అటవీ ప్రాంతానికి తీసుకువెళ్లారని దుయ్యబట్టారు. తమకు కనీసం నీళ్లు ఇవ్వకుండా తిప్పిన పోలీసులు.. దాడులు చేసిన వాళ్లను కూర్చోబెట్టి బిర్యానీలు తినిపించారని విమర్శించారు. పోలీసులను అడ్డం పెట్టుకొని తమ ఎమ్మెల్యేపై దాడి చేసినప్పుడు రేవంత్‌కు, డీజీపీకి లా అండ్ ఆర్డర్ గుర్తు రాలేదా? అని నిలదీశారు. సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి రెచ్చగొట్టేలా మాట్లాడితే.. ఆ పార్టీ కార్యకర్తలు కూడా అలాగే చేస్తారని ధ్వజమెత్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పాలన నడుస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణలో అరాచక పాలన గురించి రాహుల్‌గాంధీ మాట్లాడాలని డిమాండ్ చేశారు. దేశం బయట స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల గురించి మాట్లాడడం కాదని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలపై మాట్లాడాలని సూచించారు. పీఏసీ చైర్మన్ పదవికి ఎన్నిక జరిగిందని రేవంత్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు మొట్టి కాయలు వేయడంతో రేవంత్ కొత్త డ్రామాకు తెరలేపారని ఆరోపించారు. తొమ్మిది నెలలుగా పాలనపై కాకుండా.. పైసలపైనే దృష్టి పెట్టారని విమర్శించారు. కరీంనగర్ నుంచి వచ్చి హైదరాబాద్‌లో పెత్తనం ఏంటని కౌశిక్‌రెడ్డిని గాంధీ నిలదీయడంతోనే సెటిలర్ అంటూ కౌశిక్ మాట్లాడాల్సి వచ్చిందన్నారు. ఆంధ్రా నాయకుల మీద రేవంత్ కపట ప్రేమను ఒలకబోస్తున్నారని పేర్కొంటూ గతంలో చినజీయర్‌ను, యాదాద్రి ప్లాన్ ఇచ్చిన ఆనంద్ సాయిని ఆంధ్రోళ్లు అని సంబోధించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ తాము ఇలాంటి నిర్బంధాలు చూడలేదన్నారు. ఉన్నతమైన స్థానంలో ఉన్న డీజీపీ.. ప్రతిపక్షాల గొంతు నొక్కేలా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. గుడ్డిగా రేవంత్ ఆదేశాలను అమలు చేయడం మాని.. విచక్షణతో పని చేయాలని, చట్ట ప్రకారం నడుచుకోవాలని పోలీసులను కోరారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ శ్రేణులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురువారం నాటి తొక్కిసలాటలో భుజం నొప్పి మొదలైందని, ఎమ్మారై స్కాన్ తీసి 15 రోజుల పాటు ఫిజియోథెరపీ చేయించుకోవాలని వైద్యులు సూచించారని హరీశ్ తెలిపారు.

## దేశం గొప్ప నాయకుడ్ని కోల్పోయింది

ఎదిగారన్నారు. కమ్యూనిజం పట్ల ఆసక్తి పెంచుకుని, ఆ పార్టీలో చేరి అంచలంచెలుగా ఎదిగి, పార్టీకి జాతీయ ప్రధాన కార్యదర్శి అయ్యారని కొనియాడారు. అందరినీ నవ్వుతూ పలకరిస్తూ కలుపుగోలుగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. దేశం గొప్ప రాజకీయ నాయకుడిని కోల్పోయినందుకు బాధగా ఉందని చెప్పారు. అంతకుముందు ఏచూరి మృతదేహన్ని ఎయిమ్స్ నుంచి జేఎన్‌యూకు తరలించారు. తర్వాత ఆయన స్వగృహానికి తరలించారు. మరోవైపు, కేరళ సీఎం పినరయి విజయన్, జేఎన్‌యూ విద్యార్థి సంఘం మాజీ నేత, కాంగ్రెస్ నేత కన్నయకుమార్ తదితరులు ఏచూరి మృతదేహనికి నివాళులు అర్పించారు. సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఏపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, పార్టీ నేతలు జూలకంటి రంగారెడ్డి, వీరయ్య, బి.వెంకట్ తదితరులు నివాళులర్పించారు.

### నేడు ఎయిమ్స్‌కు భౌతిక కాయం

సీతారాం ఏచూరి భౌతిక కాయాన్ని నేడు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సీపీఎం ప్రధాన కార్యాలయంలో ప్రజల సందర్శనార్థం ఉంచుతారు. అనంతరం ఏచూరి కోరిక మేరకు ఆయన మృతదేహన్ని ఎయిమ్స్‌కు అప్పగించనున్నారు.

# చిన్న పెద్ద తేడా లేకుండా కుక్కలు ఎగబడి కరుస్తున్న నియంత్రణపై జిహెచ్ఎంసి నిర్లక్ష్యం!

## శ్రీ శ్రీనివాస కాలనీలో చిన్నపిల్లలపై నిత్యం వీధి కుక్కల దాడులు





హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 13 : హయత్ నగర్ డిపో రోడ్డు శ్రీ శ్రీనివాస కాలనీలో వీధి కుక్కలు చిన్న పెద్ద తేడా లేకుండా కుక్కలు ఎగబడి కరుస్తున్నాయి, గుంపులు గుంపులుగా కాలనీలో తిరుగుతూ, ఒంటరిగా కనపడ్డ పిల్లలపై, పెద్దలపై కూడా దాడులు చేస్తున్నాయి, జిహెచ్ఎంసి అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడే కరువు , వీధి కుక్కల దాడులపై హైకోర్టు సీరియస్.. వీధి కుక్కల భారీ నుంచి పిల్లల్ని రక్షించేందుకు పరిష్కార మార్గాలను అన్వేషించాలన్న హైకోర్టు. అయినా పట్టించుకునే నాధుడే లేడు. మరి వీధి కుక్కల బాధ్యత ఎవరిది.? ప్రజలద.? ప్రభుత్వందా.? వీధి కుక్కల నియంత్రణలో జిహెచ్ఎంసి అదే ఆల సత్యాన్ని ప్రదర్శిస్తుంది, కాలనీలలో చిన్న పెద్ద తేడా లేకుండా కుక్కలు గుంపులుగా దాడులు చేస్తున్నాయి, గత సంవత్సరం నుంచి హయత్ నగర్, డిపో రోడ్డు, శ్రీ శ్రీనివాస కాలనీలో వీధి కుక్కలు విపరీతంగా పెరిగిపోయి చిన్నారుల పై దాడులు చేస్తున్నాయి, రోడ్డుపై వెళ్లే వాళ్లపై దాడి చేస్తున్నాయి, ప్రజలు వీటి నుండి కాపాడాలని అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు,కాలనీ కమిటీ నాయకులు మొరపెట్టుకున్న వినే నాధుడే లేడా.! పిల్లలు ప్రాణాలు పోతున్న పట్టించుకోకపోతే ఎలా.! తక్షణమే వీధి కుక్కల నియంత్రణలో జిహెచ్ఎంసి దూకుడు పెంచాలని ప్రజలు భావిస్తున్నారు, వీధి కుక్కల దాడిలో పిల్లల ప్రాణాలు పోతే జిహెచ్ఎంసి అధికారులే బాధ్యత వహించాలని, పలు విద్యార్థి ,యువజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి

# నిర్లక్ష్యమే ముంచేసింది

**నిన్న బుడమేరు.. నేడు ఏలేరు**

**ఇది ఏమాత్రం బాధ్యత లేని ప్రభుత్వం**

**ఏలేరు వరద ప్రాంతాల పర్యటనలో వైఎస్ జగన్ ధ్వజం**



కాకినాడ: వరదల నియంత్రణలో రాష్ట్ర ప్రభుత్వం దారుణంగా విఫలమైందని.. వరద హెచ్చరికలను పెడచెవిన పెట్టి విజయవాడను ముంచేసిన మాదిరిగానే ఏలేరు వరద విషయంలో అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించి రైతుల నోట్లో మట్టి కొట్టిందని మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఒక బాధ్యత లేని ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఏలేరు రిజర్వాయర్‌కు వరద వస్తుందని, అది ప్రమాదకర స్థాయిలో ఉంటుందని ప్రభుత్వానికి ముందే సమాచారం అందినా కాలువ ద్వారా నీటిని వదలకుండా తాత్సారం చేసి చివరకు సామర్థ్యానికి మించి వదిలి ముంచేశారని ధ్వజమెత్తారు. ఇరిగేషన్, రెవెన్యూ, హోంశాఖలతో కనీసం సమీక్షించకుండా సీఎం చంద్రబాబు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని మండిపడ్డారు. విజయవాడ ఎలా అతలాకుతలమైందో అలాంటి నిర్లక్ష్యమే ఏలేరు విషయంలోనూ కనిపిస్తోందన్నారు. పిఠాపురం నియోజకవర్గంలోని ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో వైఎస్ జగన్ శుక్రవారం పర్యటించారు. మాధవాపురం, పాత ఇసుకపల్లి, నాగులాపల్లి, రమణక్కపేట తదితర గ్రామాల్లో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి రైతులను ఓదార్చారు. దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. అనంతరం రమణక్కపేటలో మీడియాతో మాట్లాడారు. ప్రీమియం చెల్లించకుండా ఉచిత పంటల బీమాను గాలికొదిలేసి రైతులను ప్రభుత్వం నట్టేట ముంచేసిందని దుయ్యబట్టారు. ఈ క్రాప్ నమోదు చేయడం లేదని, ఆర్బీకేలను అడ్రస్ లేకుండా చేశారని, సచివాలయాలను నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రన్న వస్తాడు.. రూ.20 వేలు పెట్టుబడి సాయం ఇస్తాడన్న హామీ ఏమైందని నిలదీశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

### మనుషుల విలువ తెలిసి ఉంటే..

ఏలేరు రిజర్వాయర్ దగ్గర పరిస్థితిని చూస్తే విజయవాడ గుర్తుకొస్తోంది. అతి భారీ వర్షాలు కురుస్తాయని ఆగస్టు 31నే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఐఎండీ (భారత వాతావరణ విభాగం) అప్రమత్తం చేసింది. అలాంటి హెచ్చరిక అందగానే ప్రభుత్వం సమీక్ష నిర్వహించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. రెవెన్యూ, హోం, ఇరిగేషన్ కార్యదర్శులతో సమీక్ష చేయాలి. కానీ ముందే సమాచారం ఉన్నా ప్రభుత్వం పట్టించుకోలేదు. కలెక్టర్లతో మాట్లాడలేదు. సీఎస్ కూడా ఏమాత్రం పట్టించుకోలేదు. సీఎం చంద్రబాబుకు మానవత్వం ఉంటే, మనుషుల విలువ తెలిసి ఉంటే స్పెషల్ ఆఫీసర్‌ను నియమించి ఎప్పటికప్పుడు పరిస్థితి తెలుసుకుని ముందు జాగ్రత్తలు చేపట్టే వారు. కానీ అవేమీ చేయలేదు. అన్నీ గాలి కొదిలేశారు.

### ఏలేరు ఆధునీకరణపై అబద్ధాలు..

అబద్ధాలు చెప్పడంలో సీఎం చంద్రబాబు గోబెల్స్‌కు తమ్ముడే. పచ్చి అబద్ధాలాడతారు. అబద్ధాలను సృష్టించడం, వాటిని అమ్మగలగడంలో చంద్రబాబును మించిన వారు ప్రపంచంలోనే లేరు. ఆయనకు వంత పాడే మీడియా నిత్యం అవే అబద్ధాలను ప్రచారం చేస్తోంది. ఏలేరు ఆధునికీకరణపైనా చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నారు. తొలుత ఏలేరు కాలువ ఆధునికీకరణను 2008లో దివంగత వైఎస్సార్ రూ.138 కోట్లతో చేపట్టారు. ఆ తర్వాత ఎవరూ ఆ పనులను పట్టించుకోలేదు. వర్షాలు, నీళ్లు లేనప్పుడు మాత్రమే కెనాల్ ఆధునికీకరణ చేయగలం. లేదంటే క్రాప్ హాలిడే ప్రకటిస్తే కానీ సాధ్యం కాదు. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక అంచనాలు రూ.295 కోట్లకు పెంచడం మినహా పనులు చేయలేదు. నిజానికి అప్పుడు రిజర్వాయర్‌లో నీళ్లు కూడా పెద్దగా లేవు. నాడు చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఏటా కరువే. చంద్రబాబు – కరువు ఇద్దరూ కవలలే. అప్పుడు వర్షాలు కూడా లేవు. అయినా పనులు ఎందుకు చేయలేదు? 2019లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక వరుసగా వర్షాలు కురవడంతో క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో కాలువ ఆధునికీకరణ పనులు వేగంగా చేయలేకపోయాం.


### ఏం జరిగినా జగనే కారణం అంటాడు

ఏలేరు వరదలపై ప్రభుత్వానికి ముందే ఇంత సమాచారం ఉన్నా తగిన జాగ్రత్తలు తీసుకోలేదు. ఫ్లడ్ కుషన్ మేనేజ్‌మెంట్‌లో చంద్రబాబు విఫలమై రైతులందర్నీ ఇబ్బంది పెట్టారు. వరదలు వస్తే రిజర్వాయర్లను ఎలా నిర్వహించాలో ఈ ప్రభుత్వానికి తెలియడం లేదు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చి దాదాపు నాలుగు నెలలు అయింది. ఎక్కడ ఏం జరిగినా దానికి కారణం జగనే కారణం అంటాడు. విజయవాడలో వరదలు వచ్చినా జగనే కారణం.. ! ఏలేరు రిజర్వాయర్ కింద వరదలు వచ్చినా జగరీనే కారణం..! కోవిడ్ వచ్చినా జగనే కారణం.. అంటాడు! చంద్రబాబు చేయాల్సింది జగన్నామస్మరణ కాదు. ప్రతి దానికి జగన్‌పై అరవకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. ఇప్పటికైనా మమ్మల్ని నిందించడం మానుకుని ప్రజలకు క్షమాపణ చెప్పి నిజాయితీగా పాలన అందించాలి.

### సామర్థ్యానికి మించి ఒకేసారి నీటి విడుదలతో..

ఏలేరు రిజర్వాయర్ సామర్థ్యం దాదాపు 24 టీఎంసీలు కాగా 31వతేదీ నాటికే సుమారు 18 టీఎంసీలు ఉన్నాయి. సెప్టెంబర్ 1న ఏలేరు రిజర్వాయర్‌కు 9,950 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. ప్రభుత్వం జాగ్రత్త పడి ఉంటే, ఫ్లడ్ కుషన్ నిబంధన పాటించి ఉంటే ఆ మొత్తం వెంటనే కిందకు వదలాలి. ఎందుకంటే దిగువన కాలువ సామర్థ్యం 14 వేల క్యూసెక్కులు మాత్రమే. అలా అప్పుడే నీళ్లు దిగువకు వదిలి ఉంటే ఆ కాలువ పొంగకుండా ఉండేది. కానీ ప్రభుత్వం కేవలం 300 క్యూసెక్కులు మాత్రమే వదిలిపెట్టింది. సెప్టెయిబరు 4న 5,400 క్యూసెక్కులు వస్తే బయటకు పంపింది కేవలం 300 క్యూసెక్కులు మాత్రమే. ఏమాత్రం ఫ్లడ్ మేనేజ్‌మెంట్ చేపట్టలేదు. ఫ్లడ్ ఫ్లో కుషన్ ఏర్పాటు చేయలేదు. పైనుంచి నీళ్లొస్తున్నా తీవ్ర నిర్లక్ష్యం వహించారు. కేవలం 300 క్యూసెక్కులు మాత్రమే వదులుతూ వచ్చారు. దీంతో 9వతేదీ నాటికి ఏలేరు రిజర్వాయర్ పూర్తిగా నిండింది. దీంతో గత్యంతరం లేక కిందకు 21,500 క్యూసెక్స్ వదిలారు. 10వ తేదీన 26,134 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంటే ఏకంగా 27,275 క్యూసెక్స్ విడిచిపెట్టారు. అంటే కాలువ సామర్థ్యాన్ని మించి నీళ్లు వదలడంతో లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది. మరి ఇది కచ్చితంగా "మేన్ మేడ్ ఫ్లడ్" కాకపోతే మరేమిటయ్యా! అని అడుగుతున్నా. ప్రజలు పట్ల మానవత్వం చూపని, ఏమాత్రం బాధ్యత లేని ప్రభుత్వం ఇది. వరదలు వస్తే ఎలా హ్యాండిల్ చేయాలో కనీసం ఇంగితం లేని ప్రభుత్వం ఇది!

# కేజ్రీకి బెయిల్



న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: ఢిల్లీ మద్యం విధానానికి సంబంధించి సీబీఐ నమోదు చేసిన కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. నేర నిరూపణ జరగకుండానే నిందితులను సుదీర్ఘకాలంపాటు జైలులో నిర్బంధించటం వారి వ్యక్తిగత స్వేచ్ఛ హక్కును హరించటమేనని అత్యున్నత న్యాయస్థానం మరోమారు స్పష్టం చేసింది. పంజరంలో చిలుకలా కాకుండా.. స్వేచ్ఛగా తిరిగే చిలుకలా ఉండాలని సీబీఐకి హితబోధ చేసింది. ఢిల్లీ మద్యం విధానం కేసులో ఈడీ దాఖలు చేసిన అభియోగాల నుంచి కేజ్రీవాల్‌కు గతంలోనే బెయిల్ లభించిన విషయం తెలిసిందే. అయితే, అదే కేసులో సీబీఐ ఆయనను అరెస్టు చేయటంతో.. జైలు నుంచి విడుదల కాలేదు. ఢిల్లీ హైకోర్టు కేజ్రీవాల్‌కు బెయిల్‌ను నిరాకరించింది. దీంతో, కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపిస్తూ.. బెయిల్ కోసం కేజ్రీవాల్ తొలుత విచారణ కోర్టుకు వెళ్లలేదని, కాబట్టి, ఆయన విజ్ఞప్తిని విచారణ కోర్టుకు బదిలీ చేయాలని పేర్కొన్నారు. బెయిల్ కోసం తొలుత ట్రయల్ కోర్టుకు వెళ్లాలన్నది వాస్తవమేనని ధర్మాసనం అంగీకరిస్తూ.. హైకోర్టు ఈ కేసుపై విచారణ జరిపినప్పుడు.. కేసును కింది కోర్టుకు బదిలీ చేసి ఉండాల్సిందని స్పష్టం చేసింది. 'ఈ దశలో ఇప్పుడు, తిరిగి ఈ కేసును విచారణ కోర్టుకు పంపించటం సరైంది కాదు. బెయిల్ వ్యక్తిగత స్వేచ్ఛతో ముడివడిన అంశం. ఇటువంటి కేసులను వాటిలో ఉన్న సానుకూలతల (మెరిట్స్) ఆధారంగా నిర్ణయించాలేగానీ.. సాంకేతిక అంశాలను చూపుతూ కోర్టుల మధ్య తిరిగేలా చేయకూడదు' అని పేర్కొంది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో దర్యాప్తు సమీప భవిష్యత్తులో పూర్తయ్యేలా లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

### న్యాయమూర్తులు.. విడిగా తీర్పులు

కేజ్రీవాల్‌కు బెయిల్ ఇస్తూనే.. తీర్పును న్యాయమూర్తులిద్దరూ వేర్వేరుగా వెలువరించారు. జస్టిస్ సూర్యకాంత్ 27 పేజీల తీర్పును, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ 33 పేజీల తీర్పును ఇచ్చారు. సీబీఐ తీరును జస్టిస్ భుయాన్ ప్రశ్నించారు. ఈడీ కేసులో బెయిల్ వచ్చి జైలు నుంచి కేజ్రీవాల్ విడుదలయ్యే తరుణంలో ఆయనను సీబీఐ అరెస్టు చేయటాన్ని ప్రశ్నించారు. 'దేశంలోని ఒక ఉన్నతస్థాయి దర్యాప్తు సంస్థ సీబీఐ. ప్రజా శ్రేయస్సు దృష్ట్యా సీబీఐ నిష్పక్షపాతంగా ఉండటమే కాదు.. అలా ఉన్నట్లు కనిపించాలి. సీజర్ భార్యలాగా ఒక దర్యాప్తు సంస్థ కూడా నిష్పాక్షికంగా ఉండాలి. కొంతకాలం కిందటే ఈ కోర్టు సీబీఐని పంజరంలో చిలకతో పోల్చింది. తనపై ఉన్న ఈ ముద్రను సీబీఐ తొలగించుకోవాలి' అని జస్టిస్ భుయాన్ హితవు పలికారు. (దర్యాప్తు మొదలైన తర్వాత) 22 నెలల సుదీర్ఘ కాలవ్యవధిలో లేని తొందర.. ఈడీ బెయిల్ మంజూరు చేయగానే ఎందుకు వచ్చింది? అప్పటికప్పుడే కేజ్రీవాల్‌ను ఎందుకు అరెస్టు చేశారు? అని నిలదీశారు. ఇవే అభియోగాలకు సంబంధించి ఈడీ కేసులో బెయిల్ లభించిన వ్యక్తిని ఇంకా జైలులో నిర్బంధించటం అంటే న్యాయాన్ని నిరాకరించటమేనన్నారు.

### సీఎం ఆఫీసుకు వెళ్లొద్దు..

సీఎం కార్యాలయానికి, ఢిల్లీ సచివాలయానికి వెళ్లొద్దని, అధికారిక ఫైళ్లపై సంతకం చేయవద్దని, ఏదైనా ఫైల్ మీద సంతకం తప్పనిసరైతే ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి తీసుకోవాలని కేజ్రీవాల్ మీద ఈడీ కేసులో బెయిల్ ఆంక్షలు ఉన్నాయి. కాగా, ప్రస్తుత సీబీఐ కేసులో కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేస్తూ.. ఈడీ కేసు బెయిల్‌లో విధించిన ఆంక్షలనే విధించటం గమనార్హం. రూ.10 లక్షల వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని, ఇదే మొత్తంతో ఇద్దరు ష్యూరిటీ ఇవ్వాలని పేర్కొంటూ బెయిల్ ఇచ్చింది. కేసుపై బహిరంగంగా ఎటువంటి వ్యాఖ్యానాలు చేయవద్దని కేజ్రీవాల్‌ను ఆదేశించింది. కేజ్రీవాల్‌ను ఈడీ మార్చి 21వ తేదీన అరెస్టు చేసింది.

### మద్యం కేసు ఫైళ్లపైనే ఆంక్షలు: సింఘ్వీ

ఢిల్లీ మద్యం కేసుకు సంబంధించిన ఫైళ్లు తప్ప ఇతర ఏ ఫైల్ మీదైనా సీఎం కేజ్రీవాల్ సంతకం చేయవచ్చని, బెయిల్ ఆంక్షలు కేవలం మద్యం పాలసీ ఫైళ్లకు మాత్రమే పరిమితమని ఆయన తరఫున వాదించిన అభిషేక్ సింఘ్వీ తెలిపారు. కేజ్రీవాల్ విడుదలయ్యారుకానీ.. ఎటువంటి అధికారాలు ఉండవంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. కేజ్రీవాల్ అధికారాల్ని ఢిల్లీ ప్రభుత్వం లేదా రాష్ట్రపతి పాలన తప్ప మరే శక్తీ తొలగించలేదని పేర్కొన్నారు.



## రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

వార్త మిర్రర్ మల్లాపూర్ సెప్టెంబర్ 13:కొత్త ధాం రాజ్ పల్లి గ్రామంలో రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.శుక్రవారం రోజున గణపతి వద్ద కుంకుమ పూజా, అన్నదానం కార్యక్రమలు నిర్వహించారు. స్వామీ వారికి అభిషేకం నిర్వహించి , ప్రత్యేక పూజలు చేశారు. టీపిసిసి డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు గణపతి నీ సందర్శించి ప్రత్యేక పూజ చేశారు.గణపతి నీ సందర్శించిన సుజిత్ రావు నీ రెడ్డీస్ యూత్ సభ్యులు సన్మానించారు. ఇట్టి కార్యక్రమం లో మాజీ ఎంపిపి సరోజన ఆది రెడ్డి, మాజీ సర్పంచ్ సరిత కమలాకర్ రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, రెడ్డీస్ యూత్ సభ్యులు దినేష్,కిషోర్,శ్రీనివాస్, శేఖర్,నరేష్, వినోద్, రాం చందర్,జగదీష్, వెంకట్ రెడ్డి, సోమ రెడ్డి,మహేష్, స్వామి, మణి, అజయ్, మారుతి ,నాగ రాజ్, అనిరుధ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులను
## కార్యకర్తలను అరెస్టు చేయడం అప్రజాస్వామికం
### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 13 రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను విద్యార్థి నాయకులను ఎక్కడికక్కడ ముందస్తు, పేరుతో అక్రమ అరెస్టులను బిఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు డా, ర్యాకల శ్రీనివాస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయకుండా బిఆర్ఎస్ శ్రేణులను అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ వ్యతిరేకత నుంచి గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల వసతులపై విద్యార్థులు చేస్తున్న ఆందోళన పై ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించలేక రాష్ట్రంలో అల్లర్లు సృష్టిస్తూ ఇతర హామీల నుంచి ప్రజలను పక్కదోవ పట్టిస్తుందని అన్నారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్



## ఉప్పల లింగస్వామిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

సంస్థాన్ నారాయణపూర్,:( వార్త మిర్రర్ )

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి తండ్రి ఉప్పల పెద్దులు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు అండగా ఉంటాము అని మనో ధైర్యాన్ని ఇచ్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబిసి కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్, గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొను రెడ్డి నరసింహ, రాచకొండ రమేష్ బాబు, ఉప్పల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కృష్ణ యాదవ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



వార్త మిర్రర్ మల్లాపూర్ సెప్టెంబర్ 13 :

మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలో శ్రీకృష్ణ యాదవ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం రోజున అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు అభిషేక అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లు సంతోష్, మాజీ ఎంపీటీసీ మంజుల లక్ష్మారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మల్లారపు వేణు, తొట్ల శంకర్, కడ కొమురయ్య, బైర సంత మల్లయ్య, యూత్ సభ్యులు అందరు గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## శ్రీ కంఠమహేశ్వర స్వామి
## బోనాల కరపత్రాలు ఆవిష్కరణ.

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 13 :( వార్త మిర్రర్ )

నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర దేవస్థాన మహోత్సవ బోనాల కరపత్రాలను దేవాలయ ప్రాంగణంలో గౌడ కులస్తులు కలిసి ఆవిష్కరించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 15,16, 17 నా జరిగే ఈ ఉత్సవాలను గౌడ కులస్తులు బంధువులు గ్రామ ప్రజలు పాల్గొని స్వామి వారి కళ్యాణం అలాగే బోనాలకు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో కంఠమహేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులు రాపర్తి కరుణాకర్ గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు బద్దం యాదయ్య గౌడ్, గీతా పనివారల సంఘం అధ్యక్షులు నీళ్ల గాలయ్య గౌడ్,మొగుదాల సత్తయ్య, పాలకూర్ల యాదయ్య గౌడ్, పాలకూర్ల సతీష్ గౌడ్, పందుల యాదగిరి గౌడ్, నీళ్ల రాజు గౌడ్, దూసరి నారాయణ గౌడ్, వీరమల్ల కృష్ణయ్య గౌడ్, బొమ్మని రఘుగౌడ్, సుర్వి వెంకటేష్ గౌడ్, బద్దం లింగస్వామి గౌడ్,విరమళ్ల వెంకటేష్ గౌడ్,ఐటిపాముల లింగస్వామి గౌడ్, చింతల గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం..బహుజన రాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 13

హైదరాబాద్ నెక్లెస్ రోడ్ నీర కేఫ్ ఆవరణలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ గౌడ సంఘం 13వ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులంతా హాజరయ్యారు ఈ సమావేశంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ గౌడ్స్ రాజకీయాల్లో మరింతగా ఎదగాలని చట్టసభల్లో గౌడ్స్ ల ప్రాతినిధ్యం పెరగాలని అన్నారు, రాష్ట్రంలో రాబోయే స్థానిక ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా, ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై గౌడ్స్ ప్రాతినిధ్యం వహించాలని, వారికి అండగా తెలంగాణ గౌడ సంఘం ఉంటుందని అన్నారు,రాష్ట్రంలో గౌడ సామాజిక వర్గాన్ని బలోపేతమే లక్ష్యంగా ఏర్పాటైన తెలంగాణ గౌడ సంఘం గత ప్రభుత్వం తో గౌడ సామాజిక వర్గం బలోపేతంకై గౌడన్నల సమస్యలను, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేమని అన్నారు, ఈ నెక్లెస్ రోడ్ లో నిరా కేఫ్ ఏర్పాటు, గౌడ సంఘానికి ప్రభుత్వ స్థలంపై, గౌడ్ అన్నలకు సేఫ్టీ మోకులు అందించాలని, గత ప్రభుత్వం పైనే ఒత్తిడి తీసుకొచ్చామని తెలిపారు, నేడు నిరాకేఫ్ ప్రారంభం సంతోషమని, నిరా కేఫ్ కేసులను తెలంగాణలోని ప్రతి మండలంలో ఏర్పాటు చేయడం కోసం. గౌడ సామాజిక వర్గం బలోపేతం చేయడం కోసం. రాష్ట్రంలో యువగీతా కార్మికులను గుర్తించి



ఎక్సైజ్ శాఖ వారికి లైసెన్సులు అందజేసేలా ,గీత వృత్తిని ప్రభుత్వం మెరుగుపరిచేలా గౌడ ఫెడరేషన్ కు నిధులు విడుదల చేసేందుకు నేటి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు అనురాధ గౌడ్, గౌడ సంఘం నాయకులు, దేవేందర్ గౌడ్, సుర్వి భీష్మ గౌడ్, లింగాల నాగేశ్వర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, నరేందర్ గౌడ్, నోముల సిద్దు గౌడ్ , నర్సింగ్ గౌడ్, ప్రశాంథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

సంస్థాన్ నారాయణపూర్ :( వార్తమిర్రర్) నారాయణపూర్ మండల కేంద్రంలో హైదరాబాదులో నిన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మరియు కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మధ్య జరిగిన ఘర్షణలో భాగంగా ఈరోజు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే గాంధీ ఇంటికి వేలాదిమంది కార్యకర్తలతో వస్తానని సవాల్ చేసిన సందర్భంగా ఈరోజు సంస్థాన్ నారాయణపురం పోలీసులు ముందస్తుగా బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ నర్రి నర్సింహా నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం మరియు నాయకులను అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి అరెస్టులు బీఆర్ఎస్ పార్టీకి కొత్త ఏమీ కాదని గతంలో తెలంగాణ ఉద్యమంలో ఎన్నోసార్లు అరెస్టై స్టేషన్ పోయిన రోజులు ఉన్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలు చిన్న భిన్నం అవుతున్నాయని అన్నారు. కచ్చితంగా రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఎడ్ల సతీష్ యాదవ్, మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, మండల మహిళా నాయకురాలు చింతకింది ఉష, మాజీ ఉప సర్పంచ్ గంట పరమేష్, మండల నాయకులు డాక్టర్ ఎర్రోళ్ల లింగస్వామి, ఎర్రోళ్ల వెంకటేశం, చిలువేరు



ముత్యాలు, కంత్రోతు మోత్య, రావుల ఎల్లయ్య, జనుల కిరణ్, జినుకల ఫక్కీర్, ఉప్పల ఆంజనేయులు, జక్కిడి యాదిరెడ్డి, రాసాల వెంకటేశం, జనగాం నర్సింహా, చిలువేరు వెంకటేశం లను అరెస్ట్ చేశారు.

## జగద్గిరిగుట్ట సగర సంఘం ఆధ్వర్యంలో భీమయ్య సగర సంస్మరణ సభ

### భీమయ్య సగర సేవలను కొనియాడిన: రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 13

సగర జాతికి కీ,శే గిన్నె భీమయ్య సగర చేసిన సేవలు మరువలేనివని సగర సంగం రాష్ట్ర నాయకులు అభిప్రాయపడ్డారు. జగద్గిరిగుట్ట సగర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వెంకటేశ్వర నగర్ కాలనీలో ఉన్న సగర సంఘం కార్యాలయంలో ఇటీవల అకాల మరణం చెందిన గిన్నె భీమయ్య సగర సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సంతాప సభలో హాజరైన సగర సంఘం రాష్ట్ర నాయకులు, సగర భగీరథ ఆత్మ గౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్, యాదాద్రి సగర ఉప్పర అన్నదాన సత్ర సంఘం నాయకులు పాల్గొని భీమయ్య సగర గురించి స్మరించుకున్నారు. మూడు దశాబ్దాలుగా సగర కులానికి అనేక హోదాలలో సేవలందించిన గిన్నె భీమయ్యసగర లేని లోటు సగరులకు తీరనిది అని అన్నారు. జగద్గిరిగుట్ట సగర సంఘం వ్యవస్థాపకుల్లో ఒకరైన గిన్నె భీమయ్యసగర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోశాధికారిగా శ్రీశైల అన్నదాన సత్రం అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రాంతంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రిలో సగరు ఉప్పర అన్నదాన సత్ర నిర్మాణానికి సంకల్పించి వ్యవస్థాపక అధ్యక్షులుగా చేసిన కృషి మరువలేనిదని అన్నారు. గిన్నె భీమయ్య సగర సగర కులానికి చేసిన సేవలు నేడు సగరకుల నాయకులకు ఆదర్శమని కొనియాడారు. భీమయ్య సగర ఆశయ సాధన కోసం భవిష్యత్తులో సగర కులాన్ని సంఘటిత పరిచి ఉన్నత శిఖరాల వైపు తీసుకుపోయే ప్రయత్నం ప్రతి ఒక్కరు చేయాలని పిలుపునిచ్చారు. గిన్నె భీమయ్య సగర స్మారకార్థం యాదాద్రిలో నిర్మాణంలో ఉన్న అన్నదాన సత్రంలో చిరస్థాయిగా ఉండే వ్యవస్థను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర నాయకులు హామీ ఇచ్చారు. గొప్ప వ్యక్తిత్వంతో పాటు సంఘ సేవలో ముందున్న భీమయ్య సగర నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. జగద్గిరిగుట్ట సగర సంఘం ప్రధాన కార్యదర్శి ఆస్కాని శ్రీనివాస్



సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భీమయ్య సగర కుటుంబ సభ్యులతో పాటు సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, సగర ఆత్మగౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సగర, యాదాద్రి సగర ఉప్పర అన్నదాన సత్ర సంఘం అధ్యక్షులు కే పి రాములు సగర, రాష్ట్ర సగర సంఘం ముఖ్య సలహాదారులు ఆర్.బి ఆంజనేయులు సగర, గౌరవ సలహాదారులు రామ్ సగర, రాష్ట్ర సగర సంఘం మాజీ అధ్యక్షులు బంగారు నరసింహ సగర, జాతీయ సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు మందాడి ఉదయ్ సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, యువజన సంఘం గ్రేటర్ అధ్యక్షులు సీతారాం సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక శ్రీనివాస్ సగర, సంయుక్త కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర, జగద్గిరిగుట్ట సగర సంఘం అధ్యక్షులు కొండయ్య సగర, స్టీరింగ్ కమిటీ వైస్ చైర్మన్ ఎం రాములు సగర జగద్గిరిగుట్ట ప్రాంతీయ సగర సంగం మరియు మహిళా సంఘం యువజన సంఘం సర్వ సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.




## గట్టుప్పల్ మండల కేంద్రంలో
## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

### - తెలంగాణలో రావణ పాలన నడుస్తున్నది
### - బిఆర్ఎస్ మండల కన్వీనర్ యిడం కైలాసం నేత

నల్గొండ జిల్లా వార్తా మిర్రర్ ప్రతినిధి...డిజిపి కార్యాలయం ముట్టడికి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపు ఇచ్చారు. సందర్భముగా రాష్ట్ర వ్యాప్తంగా బి ఆర్ ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ లకు తరలించారు. ఈ సందర్భముగా బి ఆర్ ఎస్ గట్టుప్పల మండల కన్వీనర్ ఇడం కైలాసం, మాజీ ఎంపీటీసీ గొరిగే సత్తయ్య మాట్లాడుతూ.. రాష్ట్రం లో రావణ (రేవంత్) పాలన నడుస్తుందని, ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే లకు రక్షణ ఇవ్వడం ప్రభుత్వానికి చేతకావడం లేదని, మొన్న ఖమ్మం లో వరద బాధితుల ను పరామర్శించడానికి వెళ్లిన ఎంఎల్ఏ లపై, నిన్న హైదరాబాద్ లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడులు చేయడాన్ని టిఆర్ఎస్ గట్టుప్పల మండల శాఖ తీవ్రంగా ఖండిస్తున్నాము అని ఇడం కైలాసం అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమం చేస్తామంటే ఎంఎల్ఏ లను, నాయకులను అరెస్టు చేయడం ప్రభుత్వ కాంగ్రెస్ పార్టీ రాక్షస పాలనకు నిదర్శణాలని ఆయన అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ పుట్టిందే ఉద్యమాల నుండి అని, అరెస్టు లకు భయపడేది లేదని అన్నారు. అరెస్టయిన వారిలో బి ఆర్ ఎస్ నాయకులు భీమగాని యాదయ్య, మదగాని వెంకటేష్ గౌడ్, మదగాని రామశంకర్, జూలూరి పురుషోత్తం, బి పి ఎల్ గౌడ్, కట్ట స్వామి, మలిగే మల్లేష్, ఈశ్వరప్ప, వావిళ్ళ వెంకటేశం, బరిగేలా లింగయ్య తదితరులు వున్నారు.



## ప్రిన్సిపాల్ ను సన్మానించిన జిల్లా ఎన్ ఎస్ ఎస్ నోడల్ అధికారి.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 13.జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే.వేంకయ్యను జగిత్యాల జిల్లా జాతీయ సేవ పథకం ( ఎన్ ఎస్ ఎస్) నోడల్ అధికారి డాక్టర్ పడాల తిరుపతి గురువారం సాయంత్రం శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఒక ప్రిన్సిపాల్ గా పని చేయడం అభినందనీయమని గుర్తు చేస్తూ,ఆయన చేసిన సేవలకు ఫలితం ఇప్పుడు లభించిందని అన్నారు.దాదాపు 35 సంవత్సరాల నుంచి కోరుట్ల,మెట్ పల్లి పట్టణాలలోని విద్యార్థులకు విద్యాభ్యాసం చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. విద్య, వైద్య,ఆరోగ్య, పోలీసు, రెవెన్యూ,ఎక్సైజ్,ఆర్థిక, పంచాయతీరాజ్ తదితర శాఖలలో ఆయన విద్యార్థులు వివిధ హోదాలలో పని చేస్తున్నారని స్పష్టంగా పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 136 వ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇటీవల హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగిన వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురు బ్రహ్మ - 2024 అవార్డును ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేంకయ్య అందుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారిగా రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు లభించిందని, అందుకు ఉదాహరణగా ఈ - టీ వీ లో "యువ" కార్యక్రమం ప్రసారం కావడమేనని అన్నారు. భవిష్యత్తులో ప్రిన్సిపాల్ వేంకయ్య మరెన్నో అవార్డులను అందుకొని, అందరికీ ఆదర్శంగా నిలవాలని జిల్లా ఎన్ ఎస్ ఎస్ నోడల్ అధికారి పడాల తిరుపతి ఆకాంక్షించారు. జిల్లా ఎన్ ఎస్ ఎస్ నోడల్ అధికారి డాక్టర్ పడాల తిరుపతి తనను సన్మానించడం పట్ల ప్రిన్సిపాల్ వేంకయ్య హర్షం వ్యక్తం చేశారు.



## తెలంగాణ గౌడ సంఘం 13వ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సర్దార్ పాపన్నకు ఘన నివాళు లర్పించిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 13

హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లో మీరా కేఫ్ ఆవరణలో తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ గౌడ సంఘం 13వ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు, సమావేశానికి ముందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్, ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కమిటీలు వేసి, తెలంగాణ గౌడ సంఘాన్ని మరింత బలోపేతం చేసి, గౌడ సామాజిక వర్గం బలోపేతంకై మరింతగా కృషి చేస్తామని అన్నారు. గౌడ్స్ రాజకీయాల్లో మరింతగా ఎదిగేలా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడ్స్ పోటీ చేసేలా ప్రోత్సహిస్తామని వారికి అండగా ఉంటామని అన్నారు. రాష్ట్రంలో గౌడ్స్ ప్రజాప్రతినిధులుగా ఎదగాలని, సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం.. బహుజన రాజ్య స్థాపనకు తెలంగాణ గౌడ సంఘం కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ గౌడ సంఘం 13వ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి విచ్చేసిన నాయకులకు, మహిళ నాయకురాలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. 13వ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న దేవేందర్ గౌడ్, సురవి భీష్మగౌడ్, లింగాల నాగేశ్వరరావు గౌడ్, వెంకటేష్ గౌడ్, నరేందర్ గౌడ్, నోముల సిద్దు గౌడ్, నర్సింగ్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, మహిళా సంఘం అధ్యక్షురాలు అనురాధ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం సభ్యులు, సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల లో కొలువైన కుడుకలతో గణపతి.



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 13.

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఫిల్టర్ బెడ్ సమీపంలో స్నేహ శీలీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కొలువైయున్న గణనాతుని దర్శించుకున్న ఆర్య వైశ్య నాయకులు అల్లాడి మహేష్ దంపతులు .వారికి అర్చకులు ఆశీర్వాదం అందజేశారు .




## గ్రామ పంచాయతీ వార్డ్ వారిగా ఓటర్ లిస్ట్ డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 13.

త్వరలో రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ నిర్వహించనున్నందున రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎలక్షన్ షెడ్యూల్ ని అనుసరించి పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఈ రోజు వల్లంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్డ్ వారిగా ఓటర్ లిస్ట్ డ్రాఫ్ట్ పబ్లిష్ చేయడం జరిగింది .డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ లో అభ్యంతరాలు ఈ నెల 14 నుండి 21 తేదీ లోపు తీసుకోవడం జరుగుతుంది .ఫైనల్ ఓటర్ లిస్ట్ పబ్లికేషన్ 28-09-2024 న చేయబడుతుంది . ఇట్టి కార్యక్రమం లో కారోబార్ గోపి , బి ఎల్ ఓ లు జమున ,భారతి , గ్రామా పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు .



## ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించాలి :: జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

ములుగు, సెప్టెంబర్ 13, వార్త మిర్రర్, సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా, పండుగ వాతావరణంలో నిర్వహించాలని, అందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన దినోత్సవం నిర్వహణ పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టరేట్ ఆవరణలో సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలు జరుగు తాయని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతా కాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని, సోమవారం మధ్యాహ్నం నాటికీ ఏర్పాట్లు పూర్తిచేసి సన్నద్ధం కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్ల పై ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు విధిగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పోలీస్ గౌరవ వందన కార్యక్రమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సెప్టెంబర్ 17న ఉదయం ముఖ్య అతిథి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకావిష్కరణ చేసి, తమ సందేశాన్ని అందజేస్తారని తెలిపారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి జిల్లా అధికారులు, సిబ్బంది అంతా తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ కె. సత్య పాల్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులు 40 శాతం లాభాల వాటా చెల్లించాలి

### -బిఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య



మందమర్రి సెప్టెంబర్ 13: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి 2023-24 గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన వాస్తవ లాభాల నుండి కార్మికులకు 40 శాతం లాభాల వాటాను వెంటనే చెల్లించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్)రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి లు డిమాండ్ చేశారు. సింగరేణి ఏరియా కాసీపేట 2గనిపై బిఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వార సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బొగ్గు గని కార్మికుల సమస్యల పరిష్కారానికి బిఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళనలను సింగరేణి కార్మికులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్(సిఎంపిఎఫ్) భవిష్యనిది లో జరిగిన 1000 కోట్ల కుంభకోణాన్ని సిబిఐతో విచారణ జరిపి, బాధ్యులైన వారిపైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, సంబంధిత సొమ్మును సీఎంపిఎఫ్ ట్రస్ట్ లో జమ చేయాలని, ప్రావిడెంట్ ఫండ్ ఆన్ లైన్ ప్రక్రియను వెంటనే ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలు నిర్మించి, అధునాతమైన వైద్య పరికరాలను ఏర్పాటు చేస్తూ, సూపర్ స్పెషాలిటీ వైద్యులను నియమించి, నాణ్యమైన బ్రాండెడ్ కంపెనీ మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను సింగరేణి రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించే పన్నుల నుండి సింగరేణి యాజమాన్యం ద్వారా రియంబర్స్మెంట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సింగరేణి అభివృద్ధి కొరకు భూములు కోల్పోయిన ప్రభావిత గ్రామాలకు అభివృద్ధి చేయుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. కారుణ్య నియామకాలతో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సింగరేణిలో పనిచేస్తున్న ప్రతి కార్మికుని సొంతింటి కల నెరవేర్చుటకు 250 గజాల భూమి, 50 లక్షల రూపాయల వడ్డీ లేని రుణం కల్పించుటకు చర్యలు తీసుకొని ప్రతి కార్మికుని సొంతింటి కలలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించుటకు రాపిడ్ గ్రావిటీ ఫిల్టరైజేషన్ ద్వారా మంచి నీరు సరఫరా చేయుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించుట కొరకు సీబీఎస్ఈ పాఠశాలలు ఏర్పాటు చేస్తూ, కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య అందిస్తూ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న పిల్లలకు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి నిధులతో సివిల్ సర్వీస్, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 4, ఎస్ఎస్సి ఆర్ఆర్బి, బిఎస్ఆర్బి ఉద్యోగాలు కొరకు కోచింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పారిశ్రామిక వివాదాల చట్టం పద్ధతి బొగ్గు పరిశ్రమలలో ఒకే విధంగా ఉండాలని, సింగరేణిలో చెకప్ సిస్టం, వెరిఫికేషన్ సిస్టం లను ప్రవేశ పెట్టాలని తెలిపారు. కాంటాక్ట్ కార్మికులకు ఎనిమిది గంటలు విధులు కల్పిస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలని, బయోమెట్రిక్ హాజరు, హై పవర్ కమిటీ వేతనాలు, వైద్యం, సామాజిక భద్రత, పిఎల్ఆర్ బోనస్ మొదలైనవి చెల్లించాలన్నారు. గని ప్రమాదాలకు కారకులైన అధికారుల పైన తక్షణమే చర్యలు తీసుకుటకు ఆదేశాలు, నియమ నిబంధనలు ఏర్పాటు చేయాలన్నారు. సేఫ్టీ కమిటీలలో జాతీయ సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు డొనికెల రమేష్, ఏరియా కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి చెట్టి వీరన్న, గని పిట్ కార్యదర్శి అచ్చ ప్రదీప్, నాయకులు అఖిలేష్ యాదవ్, ఆంబోతు సురేష్, కల్వల రాము, బూడిద వెంకటేష్, కిరణ్ కుమార్, చల్ల సాయి, చీకటి శ్యామ్ సుందర్ లు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీనివాస యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద గణనాధునికి ప్రత్యేక పూజలు

### భారీగా పాల్గొన్న మహిళ భక్తజనం



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 13

హయత్ నగర్ డిపో రోడ్డు శ్రీ శ్రీనివాస కాలనీలో గణేష్ ఉత్సవాల సందర్భంగా శ్రీ శ్రీనివాస యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన మహాగణపతికి శ్రీనివాస కాలనీ గౌరవ అధ్యక్షులు కుంచారం జైపాల్ రెడ్డి-రాధిక దంపతులు, దోర్నాల పరమేష్-విజయలక్ష్మి దంపతులు, బండ అంజిరెడ్డి-మాధవి దంపతులు, మహా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ పూజా కార్యక్రమానికి శ్రీ శ్రీనివాస కాలనీ కమిటీ నాయకులు, స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు, ఈ సందర్భంగా శ్రీనివాస కాలనీ గౌరవ అధ్యక్షులు కుంచారం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ శ్రీనివాస యూత్ అసోసియేషన్ సభ్యులు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ పద్ధతిలో మహాగణపతి మండపం వద్ద పూజలకు ఏర్పాటు చేయడం యూత్ సభ్యులను అభినందించాల్సిందే అన్నారు, ప్రతి ఒక్కరు భక్తి భావనతో పూజా కార్యక్రమానికి హాజరై ఆ గణనాథుని దీవెనలు పొందాలని, తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస కాలనీ కమిటీ అధ్యక్షులు పైళ్ల సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ధర్మారెడ్డి, వేముల అమరావతి, పాలకూరి కృష్ణ, పన్నాల వెంకటరెడ్డి, సామ పవన్ రెడ్డి, లింగారెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, పబ్బు సత్యనారాయణ, రావుల శ్రీశైలం, తదితరులు మహా గణేష్ ని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు



## గణేష్ మండపంలో అన్న ప్రసాద వితరణ మహోత్సవం

మందమర్రి సెప్టెంబర్ 13: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలోని 3వ వార్డు, ఎస్బీ టెంపుల్ ఏరియా, అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ కాలనీ గణేష్ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం భక్తులకు, ప్రజలకు అన్నప్రసాద వితరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహశీల్దార్ సతీష్, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, ఏఎస్ఐ మాజీద్ ఖాన్ ముఖ్య అతిథులుగా హాజరై, గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా మండలి కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దాసరి శ్రావణ్ కుమార్, దాసరి రాజనర్సు, బండ సారయ్య, దాసరి ఎల్లారం, రాజశేఖర్, పచ్చిక తేజ, గాదె రాజు, సాయి, గణేష్, రాకేష్ లు పాల్గొన్నారు.

## వినాయక మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



మందమర్రి సెప్టెంబర్ 13: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని గాంధీనగర్ శ్రీ వరసిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన పూజా కార్యక్రమంలో అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి-స్రవంతి దంపతులు పాల్గొని, గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వినాయక మండలి ఆధ్వర్యంలో మహిళలచే సామూహిక కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ఎండి పిల్లి రవి-స్రవంతి దంఊ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లి రవి మాట్లాడుతూ, గణనాధుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, ఆనందోత్సాహాలతో సుఖంగా జీవించాలని భగవంతుని వేడుకున్నారు. అంజనీ పుత్ర ఆధ్వర్యంలో ఎన్నో ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినాయక మండలి నిర్వాహకులు, ప్రజలు పాల్గొన్నారు.



## రైతులకు నష్టం జరగకుండా జాతీయ రహదారిని విస్తరించాలి

మందమర్రి సెప్టెంబర్ 13 : వార్త మిర్రర్ ప్రతినిధి

జిల్లాలో మంచిర్యాల-ఆర్మూర్ మధ్య జాతీయ రహదారి 63 విస్తరణలో భాగంగా రైతులకు నష్టం జరగకుండా రహదారిని విస్తరించాలని బిజెపి నేత, పెద్దపల్లి మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ లు కోరారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్హెచ్ఏఐ) హైదరాబాద్ రీజియన్ రీజినల్ అధికారిగా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన శివశంకర్ ను హైదరాబాద్ లో భూములు కోల్పోతున్న రైతులు, ఇతరులతో కలిసి వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోర్లకుంట వెంకటేష్ నేత, వెరబెల్లి రఘునాథ్ లు మాట్లాడుతూ, ఆర్మూర్ - మంచిర్యాల ల మధ్య జాతీయ రహదారి 63 విస్తరణలో భాగంగా జిల్లాలోని లక్షట్టిపెట్ మండలం, హాజీపూర్ మండలాల రైతులు భూములు కోల్పోతున్నారని, గతంలో వారు ఎల్లంపల్లి ప్రాజెక్ట లో పంట భూములు కోల్పోయారని, ప్రస్తుతం మరల జాతీయ రహదారి విస్తీర్ణానికి రైతులు తమ భూములు ఇస్తే, రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు నష్టపోకుండా జాతీయ రహదారిని విస్తరించి, రైతులకు న్యాయం చేయాలని కోరారు.



## అక్రమ నిర్మాణాలతో ఇళ్లల్లోకి మురుగు నీరు

### అనారోగ్యాలతో భగత్ సింగ్ నగర్ ప్రజలు

మందమర్రి సెప్టెంబర్ 13: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలోని భగత్ సింగ్ నగర్ వాసులు వర్షం వచ్చినప్పుడల్లా వరద నీరు స్థానిక నివాసాల్లోకి, దుకాణాల లోకి నేరుగా రావడం, అక్రమ నిర్మాణాలతో డ్రైనేజీ కాలువల ద్వారా మురుగునీరు సైతం కాలనీలో ప్రవేశించడంతో భగత్ సింగ్ నగర్ ప్రజలు తీవ ఇబ్బందులు పడుతూ, అనారోగ్యం పాలవుతున్నారని భగత్ సింగ్ నగర్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై గతంలో పట్టణం మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు నకు వినతి పత్రం అందజేయగా, శుక్రవారం ఆయన భగత్ సింగ్ నగర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత, భగత్ సింగ్ నగర్ వాస్తవ్యుడు రాయబారపు కిరణ్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు నకు పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ, భగత్ సింగ్ నగర్ కమాన్ బోర్డు వెనకాల గల మార్కెట్ షాపులలో వెనుక భాగం మొత్తం కబ్జాలు చేసి, డ్రైనేజీ నీరు పోకుండా కార్ పార్కింగ్లు నిర్మించి, షాపులకు మెట్లు కట్టి, కాలువలు పూర్తిగా మూసి వేయడంతో, డ్రైనేజీ సిస్టం పూర్తిగా ఆగిపోవడం జరిగిందన్నారు. దీంతో వర్షం వచ్చినప్పుడు కాలువల లోని మురికి నీరు, వర్షపు నీరు భగత్ సింగ్ నగర్ ఇండ్లలోకి ప్రవేశించి, ప్రజలు, చిన్న పిల్లలు అనారోగ్యాలకు గురి అవుతున్నారని తెలిపారు. వెంటనే స్పందించి, సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్ వాసులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో వినాయకుడిని పూజించాలి. ఏఐటీయూసీ జిల్లా నాయకుడు అన్నపుప్రభు

వార్త మిర్రర్ శంషాబాద్ శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ లో మైసమ్మ యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద శుక్రవారం ఏఐటీయూ జిల్లా నాయకుడు అన్నపు ప్రభు ప్రత్యేక నిర్వహించి అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు అయన మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ప్రదాత,మంగళాకారుడు, అన్ని భకార్యాలలో తొలి పూజలు అందుకునే ,జ్ఞాన శు గణేశుడికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మైసమ్మ యూత్ సభ్యులు చారి లడ్డు చారి కుక్కల కనకరాజు మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## గాంధీనగర్ కాలుష్య కూరలలో చిక్కుకుంది కాపాడండి సబ్ కలెక్టర్ విజ్ఞప్తి చేసిన

### - కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్

మిర్యాలగూడ,సెప్టెంబర్:– 13 (వార్త మిర్రర్) మిర్యాలగూడ సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటిని మిర్యాలగూడ మున్సిపాలిటీ 35 వ వార్డు కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ శుక్రవారం సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నోటు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ 35 వ వార్డు గాంధీనగర్ కాలుష్య కోరలలో చిక్కుకొని ప్రజలు అనేక రకాల జబ్బుల బారిన పడుతున్నారని అన్నారు చుట్టూ రైస్ మిల్లు ఉండడంతో దుమ్ము ధూళి పొగ రైస్ మిల్లు ల నుండి వచ్చే వ్యర్థాల వలన ప్రజలు డెంగు టైఫాయిడ్ మలేరియా క్యాన్సర్ లాంటి వ్యాధుల తో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు దానికి సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో గూడపూరి శ్రీనివాస్ మంద శీను మంద సైదులు కాశయ్య పొదిల సత్యనారాయణ కోల సైదులు నాగరాజు శ్రీనివాస్ సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ఇటిక్యాల లో ఘనంగా కుంకుమ పూజలు, అన్నప్రాసద వితరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 13

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజు గుడేటి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పూజారి శివశంకర శర్మ ప్రత్యేక పూజలు, మహిళలచే కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా శివ శర్మ మాట్లాడుతూ ప్రతి స్త్రీ అమ్మవారి శక్తి స్వరూపమని, మహిళలు పూజ చేస్తున్న సమయంలో అమ్మవారు వారిలో తన రూపాన్ని చూసుకుంటుందని అన్నారు.. అనంతరం భక్తులకు, మహిళలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడేటి రెడ్డి సంఘం అధ్యక్షులు గడ్డం అంజిరెడ్డి, కోశాధికారి ఏలేటి రవీందర్ రెడ్డి, కార్యదర్శి బద్దం రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎలేటి నరసింహారెడ్డి, సలహాదారులు, ఎడమల విజయ్ రెడ్డి, సోమనారాయణ రెడ్డి, సంఘ సభ్యులు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..




## పోషణ అభియాన్ లో సామూహిక సీమంతాలు గర్భిణీలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి.

### మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ సెప్టెంబర్ 13:– (వార్త మిర్రర్) గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని స్థానిక మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కోరారు. మిర్యాలగూడ అర్బన్ ఐసిడీఎస్ ప్రాజెక్ట్ సీతారాంపురం సెక్టార్ పరిధిలో వాసవి భవన్ లో పోషణ మాసం సామూహిక సీమంతాలు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరచుగా హెల్త్ చెక్ అప్ చేయించుకుని ఆరోగ్యకర శిశువును జన్మనివ్వాలని ఆయన కోరారు. సీడీపీఓ ఆర్.మమత మాట్లాడుతూ గర్భిణీ లు తగిన పౌష్టిహారం తీసుకోవాలని, బిడ్డ కడుపులో పడినప్పటి నుండి 2 సంవత్సరాల వరకు తీసుకోవాల్సిన 1,000 రోజుల సంరక్షణ ను వివరించారు. అనంతరం 15 మంది గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, 42 వ వార్డ్ కౌన్సిలర్ సత్యవేణి శ్రీనివాస్, సూపర్వైజ ర్లు సిహెచ్.పద్మ, లీలాకుమారి, సుశీల, నజీమా బేగం, ఎస్.రాధిక, ఆర్.వాణి, హేమాదేవి. బిసి కవిత,.సీతారాంపురం సెక్టార్ అంగన్వాడీ టీచర్స్ విజయ, నజీమా, గౌస్య, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టా పొందిన గిరిజన ముద్దుబిడ్డ రవీందర్ నాయక్

**కాకతీయ యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ విభాగంలో డాక్టరేట్**

**భారతదేశ అమెరికా దేశాల సంబంధాలపై భిన్నత్వం, వ్యూహాత్మకంలో డాక్టరేట్ పట్టా**

**గిరిజన ప్రాంత బిడ్డగా అరుదైన గౌరవం పొందిన రవీందర్ నాయక్**

**కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ల చేతి మీద పట్టా పొందిన గిరిజన బిడ్డ**



దేవరకొండ సెప్టెంబర్ 13 వార్త మిర్రర్

ఒకప్పుడు విద్య పెద్దింటి పిల్లలకే సొంతం. బంగారు తెలంగాణ లో అడవితల్లి ముద్దుబిడ్డలు, గూడెం కూలీల పిల్లలు ఉన్నత విద్యకు దగ్గరవుతున్నారు. చదువుకునే ఆసక్తి, తెలివితేటలు ఉన్నా.. సరైన ప్రోత్సాహం లేక పెద్ద చదువుల ఆశలను మొగ్గలోనే తుంచుకున్న విద్యార్థులు ఎందరో! అలాంటిది ఇప్పుడు అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యం.మధ్యతరగతి బిడ్డలకు అది అందని ద్రాక్ష. ఇక నిరుపేదలకైతే బ్రహ్మపదార్థమే. గతంలో గిరిజన బిడ్డలు చదువులు పాఠశాల విద్య దాటితే గొప్ప అనుకునేవాళ్లు. చదువుకోవాలని ఎంత ఉన్నా.. అందుకు అవకాశాలు ఎక్కడివి? కానీ, రోజులు మారాయి...రాజనీతి శాస్త్రంలో పొలిటికల్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పొందిన గిరిజన ముద్దుబిడ్డ కేతావత్ రవీందర్ నాయక్. నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం నేరేడు గోమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామానికి చెందిన కేతావత్ రాజు తల్లి కేతావత్ అంబానీ బాయి ల కుమారుడు కేతావత్ రవీందర్ నాయక్. గిరిజన కుటుంబానికి చెందిన కేతావత్ రవీందర్ నాయక్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా కాకతీయ యూనివర్సిటీలలో తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనడం జరిగింది. దేవరకొండ నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రజలకు జరుగుతున్న నీళ్లు నిధులు నియామకాలు గురించి జరిగిన ఉద్యమంలో తనవంతు సహకారాన్ని తెలంగాణ ఉద్యమంలో చాటి చెప్పారు.నిరుపేదరికంలో ఎప్పటికప్పుడు ఎదురైన పరిస్థితులను అధిగమిస్తూ ఎట్టి పరిస్థితుల్లోనైనా డాక్టరేట్ పట్టా సాధించాలన్న దృఢ సంకల్పంతో పట్టు విడవని విక్రమార్కుడిలా కేతావత్ రవీందర్ నాయక్ తన ప్రయత్నానికి ముందడుగు వేశారు. 2015 సంవత్సరం కాకతీయ యూనివర్సిటీలో ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్ష రాసి పీహెచ్డీ పొలిటికల్ సైన్స్ లో సీటును సాధించడం జరిగింది. గడిచిన ఐదు సంవత్సరాల కాల వ్యవధిలోనే డాక్టర్ రేట్ పట్టా పొందిన కేతావత్ రవీందర్ నాయక్.పొలిటికల్ సైన్స్ విభాగంలో ప్రొఫెసర్ డాక్టర్ ఏ హరిప్రసాద్ మార్గదర్శనంలో పొలిటికల్ సైన్స్ విభాగంలో భారతదేశ అమెరికా దేశాల సంబంధాలపై భిన్నత్వం వ్యూహా త్మక సంబంధాలపై డాక్టరేట్ పట్టా సాధించడం జరిగింది.ఈ డాక్టరేట్ పట్టాను కాకతీయ యూనివర్సిటీ వరంగల్ లో కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్రం విభాగానికి సంబంధించిన ప్రొఫెసర్ లు కేతావత్ రవీందర్ కు పొలిటికల్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పట్టా అందజేశారు. డాక్టరేట్ పొందిన కేతావత్ రవీందర్ నాయక్ ను సోషల్ సైన్స్ డీన్ టీ మనోహర్, సంకినేని వెంకన్న, బివో ఎస్ కృష్ణయ్య ఏ హరి ప్రసాద్ ప్రొఫెసర్ బి సంజీవరెడ్డి, ప్రొఫెసర్ వీరన్న లు డాక్టరేట్ పొందిన రవీందర్ నాయక్ ను సత్కరించి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన కేతావత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో భారతదేశ అమెరికా దేశాల సంబంధాలపై డాక్టరేట్ పట్టా పొందడం కోసం తను అహర్నిశలు శ్రమించానని వారు తెలిపారు. గడచిన మీ సంవత్సరాల్లో డాక్టరేట్ పట్టా కోసం ఎన్నో ఒడిదురుకులను ఎదుర్కొన్నారని వాటిని అధిగమించి ఈరోజు డాక్టరేట్ పట్టా పొందడం చాలా సంతోషంగా ఉందని , వారు తెలిపారు.ఎక్కడో మారుమూల ప్రాంతంలో గిరిజన ప్రాంత బిడ్డగా గౌరవ డాక్టరేట్ ను పొందడం కోసం సహకరించిన వారి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు యూనివర్సిటీ ప్రొఫెసర్లకు వారి యొక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కోళ్ల ఫామ్ ను తొలగించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో ,డిఎస్పీ కు వినతి పత్రం

దేవరకొండ సెప్టెంబర్ 13

వార్త మిర్రర్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చిన్న కోళ్ల ఫామ్ ఎదుట ముందు జరిగిన ధర్నాను అధి.కారులు స్పందించి పాఠశాలకు పరిశీలించడానికి వచ్చిన అధికారులు ఆర్డిఓ శ్రీరాములు కి డీఎస్పీ గిరిబాబు కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజే అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ దేవరకొండ ఆదర్శ పాఠశాలలో సుమారుగా 540 మంది విద్యార్థులు దుర్వాసనతో అనారోగ్యం పాలవుతున్నారని విద్యార్థిని విద్యార్థులు చదువుకున్నటువంటి పాఠశాలలో పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో స్థలం యొక్క యజమానులు కోళ్ల ఫారం ఏర్పాటు చేసి ఉంచడం జరిగింది.దీనివల్ల విద్యార్థులు దుర్వావాసనతోటి విద్యార్థిని విద్యార్థులు అనారోగ్యం పాలై వాంతులు,విరోచనాల గురవుతు న్నారని అన్నారు కేవలం ఒక్క ఆదర్శ పాఠశాల విద్యార్థులే కాకుండా పక్కనే ఉన్నటువంటి ట్రైబల్ వెల్ఫేర్ అదే విధంగా కేజీబీవీ ల విద్యార్థులు కూడా ఈ సమస్యతోటి ఇబ్బందులు గురవుతున్నారని తెలుసుకున్న అధికారులు విచారణకు వచ్చిన సందర్భంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులతో పాటు కలిసి .తక్షణమే కోళ్ల ఫామ్ను తొలగించి విద్యార్థులకు



న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు చేశారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ చరణ్, సిద్ధు, విక్రమ్, మనోహర్, అనూష శ్రావణి, మంజుల, శ్రీలత,ధనమ్మ,వైషు, సోనీ తదితరులు పాల్గొన్నారు.

## వీధి బండి తినుబండారాల వ్యాపారులు వ్యక్తిగత, పరిసరాల పారిశుద్ధ్యత, నాణ్యమైన ప్రమాణాలను పాటించాలి

### మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్

మిర్యాలగూడ సెప్టెంబర్ 13:–( వార్త మిర్రర్) తినుబండారాల వీధి వ్యాపారులు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వినియోగదారులు పెరుగుతారని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ మీటింగ్ హాలులో నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రక్షిత ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో ఫాస్ట్ ఫుడ్, ఇడ్లి గరం బండ్ల, జిలేబి, టిఫిన్, టీ స్టాల్స్ నిర్వాహకులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారులు ప్రజల ముందే ఆహార పదార్థాలు సిద్ధం చేస్తుంటారని, రుచిగా ఉంటాయని అందుకే ప్రజలు అత్యధికంగా రోడ్డు వెంట చిరుతిండి తింటారని ఆయన తెలిపారు. అన్ని బాగున్నాయని లైసెన్సు లేకుండా వ్యాపారం చెయడం తగదని లైసెన్సు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. శిక్షణ పొంది మరింత నాణ్యతతో కూడిన ఆహారాన్ని ప్రజలకు అందించాలని కోరారు. వీధి వ్యాపారులు తమ వ్యాపారం అభివృద్ధి చేసుకునేందుకు రూ 10 వేల నుండి లక్ష వరకూ6 ఋణ సౌకర్యం కల్పిస్తామని ఆయన చెప్పారు. చెత్తా చెదారం మున్సిపల్ చెత్తా వాహనాల్లో వేయాలని ఆయన కోరారు. దేశ జిడిపిలో 70 శాతం




వృద్ధిరేటు వీధి వ్యాపారుల వ్యాపారంతేనే ఉందని పట్టణ పేదరిక నిర్మూలన (మెప్మా)ప్రాజెక్టు డైరెక్టర్ కరుణాకర్ అన్నారు. వీధి వ్యాపారులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో మెప్మా టీఎంసి పి.బక్కయ్య, ఎన్ఎఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. రంగా, హైదరాబాద్ అధ్యక్షుడు డీ.వేణు, టీం సూపర్ వైజర్ ప్రసన్న, భరణి లు పాల్గొన్నారు. ఎండీ ఖాదర్ సాదేఖ, చిలుకూరి రమాదేవి శ్యాం, అమృతం దుర్గా సత్యంలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్టులు చేసి నిర్బంధం చేయటం దారుణం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 13 హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడిని ఖండిస్తూ జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ, మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంతసురేష్...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:– అరికేపూడి గాంధీ ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీ లోనే ఉనాన్నని అన్నందున మా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వారిని గులాబీ కండువాతో సత్కరించి బిఆర్ఎస్ జెండాను వారి ఇంటిపై ఎగురవేస్తా అంటే కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయటం హేయమైన చర్య..60లక్షల కార్యకర్తల బలం ఉన్న బీఆరెస్ పార్టీ జోలికి వస్తే ప్రతి దాడులను ఎదుర్కునే కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు..హరీష్ రావు పిలుపు మేరకు హైద్రాబాద్ వెళ్తున్న మా నాయకులను, కార్యకర్తలను అకారణంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేసి నిర్బంధం చేయటం దారుణం..పోలీసు వ్యవస్థను చేతిలో పెట్టికొని రేవంత్ రెడ్డి గూండాగిరి చెలాయిస్తున్నారు..విష జ్వరాలతో ప్రజలకు ఆసుపత్రిలో బెడ్లు దొరకక ఇబ్బందులు పడుతుంటే రౌడీయిజం ప్రదర్శిస్తున్నారు..ప్రజాపాలన కాగితాలకే పరిమితమై పాలన కరువైంది..కేసీఆర్ పాలన స్వర్ణయుగంల ఉంటే రేవంత్ పాలన నరక యాతన లా ఉందని తెలిపారు...ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్, మహిళ అధ్యక్షురాలు స్పందన సాగర్ రావు, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, శ్రీరాముల సువర్ణ సత్యనారాయణ,



మహేష్ గౌడ్, సాయికుమార్, మండల సమన్వయ సభ్యులు సురేందర్ నాయక్, మల్లేష్ యాదవ్, కొల్లూరి వేణు, దొంతి నాగరాజు, మాజీ ఏఎంసి చైర్మన్ ఏనుగందుల ఉదయశ్రీ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు చాంద్ పాషా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నీరేటి శ్రీనివాస్, నాయకులు పెండెం కవిత, కొత్తపెల్లి ప్రసాద్, మరిపెల్లి నారాయణ గౌడ్, రామ్ చంద్రం, వినోద్, ముక్కెర శేఖర్ తదితరులు పాల్గొన్నారు



## మన యూత్ ఆధ్వర్యంలో దాండియా

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 13జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని మన యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దాండియా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చిరంజీవి మాస్టర్ దాండియా పాటలకు కోలాటం తో అద్భుతంగా దాండియా నేర్పారు. ఈ కార్యక్రమంలో మన యూత్ నిర్వాహకులు డాక్టర్ సదుల సంతోష్, ప్రగతి హై స్కూల్ విద్యార్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కిష్టంపేట గణనాథునికి 108 రకాల నైవేద్యాలు సమర్పణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 13జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గురువారం రోజు యంగ్ స్టార్ యూత్ కిష్టంపేట ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళ భక్తులు గణనాథునికి 108 రకాల నైవేద్యాలు తెచ్చి ఘనంగా భోగం సమర్పించారు. అనంతరం యంగ్ స్టార్ యూత్ సభ్యులు భక్తులకు అల్పాహారం విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యంగ్ స్టార్ యూత్ సభ్యులు, మహిళలు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# గణేష్ నిమజ్జనోత్సవానికి పటిష్ట బందోబస్తు

# జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 13 గణేష్ నిమజ్జనోత్సవానికి సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ డిఎస్పీలు, సి.ఐ లతో శుక్రవారం రోజు జగిత్యాల జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనోత్సవానికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. గణేష్ నిమజ్జనోత్సవ%శీ% ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. పోలీస్ అదికారులు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు. నిమజ్జనోత్సవం సందర్భంగా ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు. నిమజ్జననకి డిజే ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిని బైండోవర్ చేయాలని అన్నారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనోత్సవానికి అవసరమైన నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని విజయవంతం చేయాలని



సూచించారు. శాంతి పూర్వకమైన వాతావరణంలో వినాయకుని నిమజ్జనం జరగాలని దానికి ప్రజలు కూడా సహాయ సహకారాలు అందిచాలని ఎస్పీ కోరారు. ఈ యొక్క సమావేశం లో డిఎస్పీలు రఘుచంధర్, ఉమా మహేశ్వర రావు, డీసీఆర్ బి , ఎస్ బి , సిసిఎస్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అరఫ్ అలీ ఖాన్, లక్ష్మీనారాయణ, సి.ఐ లు వేణుగోపాల్, రవి, కృష్ణ రెడ్డి, సురేష్ , నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.



## విద్యతోపాటు క్రీడ రంగాల్లో రాణించాలి

### - మండల విద్యాధికారి గంగాధర్

### - క్రీడా పోటీల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్13

విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో రాణించాలని మండల విద్యాధికారి మూలస్తం గంగాధర్ అన్నారు. రాయికల్ పట్టణంలోని బాలుర పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న మండల స్థాయి పాఠశాల స్థాయి ఎస్ జిఎఫ్ క్రీడా పోటీల ముగింపు ఉత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. మండల పాఠశాలల క్రీడల ముగింపు ఉత్సవం ఘనంగా జరిగింది.వాలీబాల్, ఖోఖో, కబడ్డీ ,అథ్లెటిక్స్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేశారు. మూడు రోజులపాటు జరిగిన క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకు బోజన వసతి కల్పించిన విస్డం స్కూల్, వివేకవర్ధిని స్కూల్, విశ్వశాంతి స్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, నీటి వసతి కల్పించిన పిఆర్టియు యూనియన్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్ లకు మండల వ్యాయామ ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ జిఎఫ్ మండల కార్యదర్శి పిడి కృష్ణప్రసాద్, ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, శ్రీపతి రాఘవులు, గట్టు రమేష్ నర్సయ్య, ఉపాధ్యాయులు పొన్నం రమేష్, చెరుకు మహేశ్వర శర్మ,వేల్పుల స్వామి యాదవ్, వ్యాయామ ఉపాధ్యాయులు పారిపెల్లి గంగాధర్, ఆడెపు సుజాత, రాజగోపాల్, రావిష్, ప్రతాప్, గంగాధర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా నోటీసు బోర్డులో ఉంచాం

### ఎంపీడీవో శేషగిరి శర్మ

మిర్యాలగూడ, సెప్టెంబర్ 13:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం 46 గ్రామపంచాయతీల్లోని వార్డులవారిగా ముసాయిదా ఓటర్ జాబితాను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించామని ఎంపిడిఓ ఏం. శేషగిరిశర్మ తెలిపారు. శుక్రవారం జాబితా, వార్డుల విభజనను ప్రజల కోసం పెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులతో 18, మండల పరిషత్ స్థాయిలో ఈ నెల19 సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 14 నుండి 21వరకు శాసనసభ నియోజకవర్గం గ్రామీణ ప్రాంతాల ఓటర్ జాబితాను వార్డు వారీగా విభజనపై అభ్యంతరాల స్వీకరణ, ఈ నెల 26న జిల్లా పంచాయతీ అధికారిచే అభ్యంతరాలపై పరిశీలన పరిష్కారం, ఈ నెల 28న తుది ఓటర్ జాబితా, వార్డుల విభజన జిల్లా పంచాయతీ అధికారిచే ప్రచురణ జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి మాతంగి రమేష్ ఉన్నారు.



## తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించే వారికి బుద్ధి చెప్పాలి

మిర్యాలగూడ సెప్టెంబర్ 13:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వార్షికోత్సవాలను అమరవీరుల స్థూపం కామ్రేడ్ దేవరకొండ రాములు స్తూపం దగ్గర కు ర్యాలీగా పోయి వారికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పటికీ తెలంగాణ ప్రాంతంలో పార్టీలు మారిన పాలన మాత్రం మారే పరిస్థితి లేదని వారన్నారు ప్రజలు ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోకుమా అన్న శ్రీ శ్రీ నినాదం అందుకొని వామపక్ష ఉద్యమాలలో పాల్గొని ప్రజా సమస్యలపై కలిసి రావాలని వారన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి లు ఎండి.సయీద్ ధీరావత్ లింగనాయక్, మండల సహాయ కార్యదర్శి అంజనపల్లి రామలింగం దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న మహిళా సమైక్య నాయకురాలు దుర్గమ్మ షమీం రైతు సంఘం నాయకులు పద్మ శాంతి వెంకటయ్య పోలేపల్లి ఉదయ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చింతమల రాములు గీత కార్మిక నాయకులు గువ్వల మట్టయ్య జమ్ముల కోటయ్య అంజమ్మ ప్రమీల మల్లమ్మ భద్రమ్మ కోరే సందీప్ దినేష్ అన్నపూర్ కోటేష్ లింగమ్మ సాయిలు పాల్గొన్నారు



## గ్రామానికి ఫ్రీజర్ అందజేత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 13

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన బేతి బుచ్చిరెడ్డి గత నెల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆయన జ్ఞాపకార్థం కుమారులు తిరుపతి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణు కు రూ.55 వేల విలువ గల ఫ్రీజర్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి తండ్రి మరణించినప్పుడు ఫ్రీజర్ అందుబాటులో లేక ఇతర మండలం నుంచి తెప్పించడం తమను కలచివేసిందని, ఎవరైనా చనిపోతే బంధువులు, స్నేహితుల చివరి చూపు కోసం ఫ్రీజర్ తప్పనిసరి అయినందున గ్రామానికి ఫ్రీజర్ అందజేస్తున్నట్లు తెలిపారు.



## సిపిఎం అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరికి జోహార్లర్పించిన సిపిఎం నల్గొండ జిల్లా నేతలు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 13:-( వార్త మిర్రర్) అనారోగ్యంతో ఢిల్లీలోని ఎయిమ్స్ హాస్పిటల్ లో మృతిచెందిన సిపిఎం అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి పార్టీవ దేహానికి ఢిల్లీలోని ఆయన నివాసంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ,సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి జోహార్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మరణం అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికే కాకుండా ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ మతన్మాద విధానాలతో సమస్యలకు గురి అవుతున్న భారత ప్రజానీకానికి తీరని లోటు అన్నారు. కష్టజీవులు, కార్మికులు, కర్షకులు వ్యవసాయ కార్మికులు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, మైనార్టీల సమస్యలపై నికరంగా నిలబడి పోరాడిన దీశాలి అని కొనియాడారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. వారి మృతికి సిపిఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ, నల్గొండ జిల్లా కమిటీ సంతాపం తెలియజేస్తుందని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామని తెలిపారు. వారి ఆశయ సాధన కోసం యావత్ పార్టీ కృషి చేస్తుందని కుటుంబ సభ్యులకు చెప్పారు. ఏచూరి మరణం సిపిఎం పార్టీని పూర్తి దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలిపారు.



## బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులకు అభినందనలు తెలిపిన బిసి నేత

మిర్యాలగూడ సెప్టెంబర్ 13:-( వార్త మిర్రర్) బీసీ కమిషన్ చైర్మన్ గా నియమితులైన గోపిశెట్టి నిరంజన్, సభ్యులుగా నియమితులైన తిరుమలగిరి సురేందర్ ను కలిసి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన బిసి కమిషన్ త్వరితగతిన బిసి కులగణనకు రూట్ మ్యాప్ ప్రకటించాలన్నారు. హైకోర్టు కూడా బిసి కులగణన మూడు నెలల లోపు చేయాలని చెప్పిందని గుర్తు చేశారు. కులగణన చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజ్వేషన్లను కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని బీసీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులను కోరినట్లు జాజుల తెలిపారు. కార్యక్రమంలో ఏంబీసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్ పాల్గొన్నారు.



## బాలగంగాధర్ తిలక్ గణేష్ ఉత్సవ కమిటీ మహా అన్నదానంలో పాల్గొన్న డాక్టర్ వేణుధర్ రెడ్డి

దేవరకొండ సెప్టెంబర్ 13 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణం సంజయ్ కాలనీలో బాలగంగాధర్ తిలక్ గణేష్ ఉత్సవ కమిటీ శాతవాహన శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నాడు టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాలగంగాధర్ తిలక్ గణేష్ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వార్డు సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా విజ్ఞానం వినయ ప్రదాత వినాయకుడని విజ్ఞానం తొలగించి సకల అదృష్టాలను సిద్ధింపజేసే ఆది పూజలు విగ్నేశ్వరుడని ఆయన అన్నారు. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఆశీర్వాదాలు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సంధ్య కాలనీ వార్డు సభ్యులు చిత్రం వాణీ ప్రదీప్, అంకురి శివ, భూష రాజు కుమార్, జేల్లా ఆంజనేయులు, గుండు సురేష్ వనం మహేష్ గుండు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు దక్కాల్సిన వాటాను హరిస్తే మరో ఉద్యమానికి మేము సిద్ధం

### దాసు సురేశ్ - అధ్యక్షులు, బీసీ రాజ్యాధికార సమితి

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి.



బీసీ కులగణనపై ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ రాష్ట్ర ప్రభుత్వంపై కీలక డిమాండ్లను తెర పైకి తెచ్చారు. ఆయన మాట్లాడుతూ, కులగణనను కేవలం బీసీలకే పరిమితం చేయకుండా, అన్ని కులాల,వర్గాల వివరాలను కూడా సమగ్రంగా సేకరించి సమగ్ర కులగణనను రాష్ట్ర హైకోర్ట్ సూచించిన విధంగా నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్ లో వెల్లడించిన విధంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తప్పక కల్పించేలా ముఖ్యమంత్రి తన బాధ్యతను నిర్వర్తించాలన్నారు., కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో పేర్కొన్న అంశాలను పూర్తిగా అమలు చేయకపోతే, ప్రభుత్వం బీసీల నుండి తీవ్రమైన ప్రతిస్పందనను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వానికి సూచించారు. కులగణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని దాసు సురేష్ వ్యాఖ్యానించారు. బీసీల హక్కులను కాపాడుతూ,"సామాజిక న్యాయం కోసం,42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు మరియు కులగణన సేకరణ పూర్తిగా జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు సంబంధించిన ప్రధాన అంశాలపై వివిధ రాజకీయ పార్టీలు దాటవేత ధోరణి అవలంబిస్తున్నాయనీ దీనిని బీసీల పట్ల ఆయా పార్టీల వ్యతిరేక ధోరణిగానే తాము భావిస్తున్నామని దాసు సురేష్ పునరుద్ఘాటించారు .. తెలంగాణ వచ్చిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు సముచిత స్థానం కల్పించక పోవడం,స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రిజర్వేషన్లను 18 శాతానికి తగ్గించడం మూలాన బీసీలు కర్రకాల్చి వాత పెట్టడం వల్లనే గత ఎన్నికల్లో అది ఓడిపోయిన విషయాన్ని కాంగ్రెస్ గుర్తెరగాలన్నారు. కాంగ్రెస్ కూడా టిఆర్ఎస్ దారిలో ప్రయాణిస్తే బీసీల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని హితవు పలికారు.. సమస్త సామాజిక సమస్యలకు కులగణన మాత్రమే పరిష్కార మార్గం అనీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకొని శీఘ్రగతిన రాష్ట్రంలో సమగ్ర కులగణన జరిగి స్థానిక సంస్థలను ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కే విధంగా చర్యలు చేపట్టాలని దాసు సురేష్ డిమాండ్ చేశారు..

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

### అక్కడికక్కడే మృతి చెందిన ఇద్దరు:





కొండమల్లేపల్లి సెప్టెంబర్ 13 వార్త మిర్రర్ జడ్చర్ల కోదాడ ప్రధాన రహదారి పీ.ఏ.పల్లి మండలం చిలకమర్రి సమీపంలో ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్, గుడిపల్లి, ఎస్సై నర్సింలు తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లి గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బురుగు ధనయ్య (59) దేవరోని తండాకు చెందిన ఇస్లావత్ లక్ష్మి (55) ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాలను దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## అన్నదాన కార్యక్రమం

సంస్థాన్ నారాయణపూర్, సెప్టెంబర్ 13(వార్త మిర్రర్):

యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపూర్ మండల అల్లందేవిచెరువు గ్రామపంచాయతీ పరిధిలో నాగవారిగూడెంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. అన్నదాన కార్యక్రమని కి స్వచ్ఛందంగా సహకరించిన ఏనుగు సుధాకర్ రెడ్డి - సంపూర్ణ దంపతులు, ఏనుగు యాదిరెడ్డి - ప్రమీల దంపతులు, ముందుకు వచ్చి అన్నిటిలో గొప్పదైన అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్, ముక్యర్ల స్వామి యాదవ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరికి ఢిల్లీలో జోహార్లు అర్పించిన సిపిఎం నల్గొండ జిల్లా నేతలు

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...అనారోగ్యంతో ఢిల్లీలోని ఎయిమ్స్ హాస్పిటల్ లో మృతిచెందిన సిపిఎం అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి పార్టీవ దేహానికి శుక్రవారం నాడు ఢిల్లీలోని ఆయన నివాసంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి గారితో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి జోహార్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మరణం అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికే కాకుండా ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ మతన్మాద విధానాలతో సమస్యలకు గురి అవుతున్న భారత ప్రజానీకానికి తీరని లోటు అన్నారు. కష్టజీవులు, కార్మికులు, కర్షకులు వ్యవసాయ కార్మికులు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, మైనార్టీల సమస్యలపై నికరంగా నిలబడి పోరాడిన దీశాలి అని కొనియాడారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. వారి మృతికి సిపిఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ మరియు నల్గొండ జిల్లా కమిటీ సంతాపం తెలియజేస్తుందని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నామని తెలియజేశారు. వారి ఆశయ సాధన కోసం యావత్ పార్టీ కృషి చేస్తుందని కుటుంబ సభ్యులకు చెప్పారు. ఏచూరి మరణం సిపిఎం పార్టీని పూర్తి దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలిపారు.



## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న -ఎస్ఐ జగన్

సంస్థాన్ నారాయణపుర్, సెప్టెంబర్ 13(వార్త మిర్రర్)

యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపుర్ మండల గుజ్జ గ్రామంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సబ్ ఇన్స్పెక్టర్ జగన్ గుజ్జ గ్రామపంచాయతీ దగ్గర ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసినటువంటి వినాయకుడు పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నారాయణపుర్ ఎస్సై జగన్. ఈ కార్యక్రమంలో సంబోజు సురేష్ ఎలిజాల శ్రీను చాడ శ్రీను పగిళ్ల శ్రీకాంత్ పోలోజి స్వామీ బంగారు వెంకటేష్ ,ఎనుగుల బాబు కేతపల్లి లింగస్వామి, పోలోజు సాయి,సీతారాం, లింగస్వామి, ప్రకాష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## పొన్నారం భక్త గణేష్ మండలిలో అన్నదానం

మందమర్రి సెప్టెంబర్13: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలంలోని పొన్నారం గ్రామ పంచాయతీ లోని భక్త గణేష్ మండలి వినాయక మండపంలో శుక్రవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం కావడంతో మండపంలో కుంకుమ పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమాల అనంతరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాసు సావిత్రి సంతోష్ కుమార్ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

### - డాక్టర్ శ్వేతా ప్రియాంక, సుధీర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 13

చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లింగారెడ్డిగూడెం ఒకటో వార్డులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున డాక్టర్ శ్వేతా ప్రియాంక, సుధీర్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తనంతరం డాక్టర్ శ్వేతా ప్రియాంక, సుధీర్ దంపతులు పాల్గొని, గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్వేతా ప్రియాంక, సుధీర్ మాట్లాడుతూ, గణనాధుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, ఆనందోత్సాహాలతో సుఖంగా జీవించాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ లో కాలినడకన ఆర్టీసీ బస్టాండు, పలు ప్రాంతాలను పర్యవేక్షించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్




మిర్యాలగూడ ,సెప్టెంబర్ :-13 (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని బస్టాండ్ లో టెయిలెట్స్ శుభ్రంగా లేవని , పరిసరాలలో వీధి దీపాలు , సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిఎం ను ఆదేశించిన ఎమ్మెల్యే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పట్టణంలోని ఆర్, ఆర్ చికెన్ నిర్వాహకులు వర్షాలను వ? బహిరంగ ప్రదేశాల్లో పడవేస్తున్నారు అని ఫిర్యాదులు రావడంతో నేరుగా వెళ్లి వారి యాజమాన్యాన్ని హెచ్చరించారు ..అనంతరం కూరగాయల మార్కెట్ లో సందర్శించి వ్యాపారులతో మాట్లాడారు.. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించి అందరికీ సహకరించాలని కోరారు. తదుపరి కేఆర్ ఎస్టేట్స్ లోనూ షాప్స్ లలో తిరిగి ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలను పూర్తిగా నియంత్రించాలని అన్నారు. అనంతరం డాక్టర్స్ కాలనీ లో హాస్పిటల్స్ మరియు మెడికల్ షాప్స్ ఒనర్స్ తో మాట్లాడి డాక్టర్స్ కాలనీలోని ట్రాఫిక్ ఇబ్బందులను




తొలగించి, వాహన దారులు రోడ్డుపై పార్కింగ్ చేయడం ద్వారా ఎమర్జెన్సీ సమయంలో అంబులెన్స్ రావడానికి ఇబ్బంది అవుతుంది కావున అందరూ కలసి ఒక నిర్ణయానికి వచ్చి ఈ సమస్యని పరిష్కరించుకోవాలి అని అన్నారు.. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న విష జ్వరాల దృశ్య పట్టణంలోని పరిశుభ్రతను మరియు ప్రజల నుంచి వచ్చిన పలు ఫిర్యాదులను పరిశీలించేందుకు నేనూరుగా కాలినడకన రావడం జరిగిందని అన్నారు.. అలాగే సానిటైజేషన్ గురించి మున్సిపల్ వారికి మరియు ట్రాఫిక్ సమస్యల గురించి పోలీస్ వారికి తెలియజేయడం జరిగింది అని అన్నారు.. అనంతరం కాలినడకన క్యాంప్ కార్యాలయంకి వెళ్ళారు..

## బీఆర్ఎస్ నేతల అక్రమ నిర్భంధాలు..అరెస్టులపై

### బీఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిజిల్లా నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 13

ప్రజా పాలన ముసుగులో రేవంత్ నియంత పాలన చేస్తున్నారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని అలాగే మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై నాయకులపై పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని బీఅర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నేతలంటే ముఖ్యమంత్రి వెన్నులో ఎందుకంత వణుకు దాడి చేసిన కాంగ్రెస్ గూండాలను వదిలి బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేయడం సిగ్గుచేటని సీఎం కనుసన్నల్లో సాగుతున్నఈ అక్రమ విధానాలను తెలంగాణ సమాజం గమనిస్తోందని.నిర్భందాలు అరెస్టులు ఆంక్షలు బీఆర్ఎస్ పార్టీకి కొత్తకాదని అరెస్టులకు బెదిరేది లేదని అధికారం ఎవరికీ శాశ్వతం కాదని అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజా క్షేత్రంలో గుణపాఠం తప్పదని సమస్యలు అడిగిన వారిని బెదిరించడం ప్రశ్నించిన వారి మీద కేసులు పెట్టడం ఇది కాంగ్రెస్ పార్టీకి చెల్లుబాటు అవుతుందని అన్నారు..

## రేపు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం : భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 13, వార్త మిర్రర్,

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 10 గంటలకు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం హట్యాతండాలో పాలేరు ఎడమ కాలువకు గండి పడిన ప్రదేశాన్ని పరిశీలిస్తారని తెలిపారు. 10.30 గంటలకు గట్టుసింగారంలో స్వాతంత్ర్య సమరయోధుడు రామిరెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తారని పేర్కొన్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటల వరకు ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు సత్తుపల్లి నియోజకవర్గంలోని వినాయక మండపాలను, రాత్రి ఏడున్నర గంటలకు కొత్తగూడెం నియోజకవర్గంలోని వినాయక మండపాలను సందర్శిస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.



## ఈవీ బ్యాటరీ రంగంలోకి రిలయన్స్ ఎంట్రీ.. ఆ రంగంలో కీలక మార్పులు వచ్చేనా..?

ఆసియాలోని అత్యంత సంపన్న పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ తన వ్యాపార సామ్రాజ్యాన్ని అత్యంత ఆశాజనకమైన రంగాల్లో ఒకటిగా ఉన్న ఈవీ బ్యాటరీల రంగంలో అడుగుపెట్టనున్నారు. ఈ రంగంలో రిలయన్స్ ఎంట్రీతో కీలక మార్పులు సాధ్యమవుతాయని నిపుణులు చెబుతున్నరు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) ప్రొడెక్టివ్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకం కింద గణనీయమైన 10 జీడబ్ల్యూహెచ్ అడ్వాన్స్‌డ్ సెల్ కెమిస్ట్రీ (ఏసీసీ) బ్యాటరీ స్టోరేజ్ ప్లాంట్‌ను పొందింది. ఆసియాలోని అత్యంత సంపన్న పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ తన వ్యాపార సామ్రాజ్యాన్ని అత్యంత ఆశాజనకమైన రంగాల్లో ఒకటిగా ఉన్న ఈవీ బ్యాటరీల రంగంలో అడుగుపెట్టనున్నారు. ఈ రంగంలో రిలయన్స్ ఎంట్రీతో కీలక మార్పులు సాధ్యమవుతాయని నిపుణులు చెబుతున్నరు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) ప్రొడెక్టివ్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకం కింద గణనీయమైన 10 జీడబ్ల్యూహెచ్ అడ్వాన్స్‌డ్ సెల్ కెమిస్ట్రీ (ఏసీసీ) బ్యాటరీ స్టోరేజ్ ప్లాంట్‌ను పొందింది. క్వాలిటీ అండ్ కాస్ట్ బేస్డ్ సెలక్షన్ మెకానిజంపై ఆధారపడిన ఈ నిర్ణయం అభివృద్ధి చెందుతున్న ఈవీ మార్కెట్‌ను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. ప్రభుత్వ పీఎల్ఐ పథకం రూ.3,620 కోట్ల ప్రయోజనాన్ని అందిస్తుంది. భారతదేశంలో ఈవీ బ్యాటరీ మార్కెట్ 2023లో సుమారుగా రూ. 49,000 కోట్లు విలువను కలిగి ఉంది. 2028 నాటికి దాదాపు రెట్టింపుగా రూ. 81,000 కోట్లకు చేరుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈవీ బ్యాటరీల రంగంలో రిలయన్స్ ఎంట్రీ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. రిలయన్స్ గ్రీన్ ఎనర్జీ రంగంలో తన ఉనికిని పెంపొందించుకోవడం మరియు స్థిరమైన రవాణా వైపు పరివర్తనకు దోహదం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఏసీసీ మాన్యుఫ్యాక్చరింగ్ పీఎల్ఐ స్కీమ్ కోసం గ్లోబల్ టెండర్‌ను జారీ చేసింది. ఏడు కంపెనీలు అవకాశం కోసం పోటీ పడుతున్నాయి. బిడ్డర్లలో ఏసీఎంఈ క్లీన్‌టెక్ సొల్యూషన్స్, అమర్‌రాజా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్, జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీలు ఈ స్కీమ్‌లో పోటీపడుతున్నాయి. భారత ప్రభుత్వం యొక్క సీపీ పోర్టల్ ద్వారా నిర్వహించిన వేలం ప్రక్రియలో సాంకేతిక, ఆర్థిక అంశాలకు సంబంధించిన వివరణాత్మక పరిశీలన ఉంటుంది.



## శివాజీ సేన యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబర్13:

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కల్వకోట గ్రామంలో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కల్వకోట గ్రామంలో శివాజీ సేన యూత్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించి తరువాత అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు అందరూ సంతోషంగా జరుపుకోవాలని, హిందూ ధర్మ ప్రకారం గణనాథుని మొదటగా పూజలు నిర్వహించుకోవడం మన ఆనవాయితీ అని తెలుపుతూ ప్రతి శుభకార్యంలో ముందుగా గణనాథుని కి పూజలు నిర్వహిస్తాము. వినాయకుడి ఆశీర్వాదము గ్రామ ప్రజలపై ఉండాలని అందరూ కూడా ఆరోగ్యంతో, సంతోషంగా ఉండాలని ఈ సందర్భంగా యూత్ సభ్యులు వినాయకుని కోరారు. ఈ కార్యక్రమంలో శివాజీ సేన యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.




## ఖాతాదారులకు ఆ బ్యాంక్ గుడ్‌న్యూస్.. ఎఫ్‌డీలపై అదిరే వడ్డీ ఆఫర్

భారతదేశంలో బ్యాంకులు పెట్టుబడిదారులను ఆకర్షించడానికి ఇటీవల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లపై ప్రత్యేక వడ్డీను ఆఫర్ చేస్తున్నాయి. భారతదేశంలో చాలా ఏళ్లుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లల్లో పెట్టుబడికి ఆసక్తి చూపుతూ ఉంటారు. అయితే పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో ఇటీవల కాలంలో ఎఫ్‌డీల్లో పెట్టుబడులు తగ్గాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డిపాజిట్లను ఆకర్షించడానికి బ్యాంకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. నిర్మలా సీతారామన్ సూచనల మేరకు బ్యాంకులు కూడా ఎఫ్‌డీల్లో పెట్టుబడులను ఆకట్టుకోవడానికి ప్రత్యేక ఆఫర్లను ప్రకటిస్తున్నాయి.భారతదేశంలో బ్యాంకులు పెట్టుబడిదారులను ఆకర్షించడానికి ఇటీవల ఫిక్స్‌డ్ డిపాజిట్‌లపై ప్రత్యేక వడ్డీను ఆఫర్ చేస్తున్నాయి. భారతదేశంలో చాలా ఏళ్లుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లల్లో పెట్టుబడికి ఆసక్తి చూపుతూ ఉంటారు. అయితే పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో ఇటీవల కాలంలో ఎఫ్‌డీల్లో పెట్టుబడులు తగ్గాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డిపాజిట్లను ఆకర్షించడానికి బ్యాంకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. నిర్మలా సీతారామన్ సూచనల మేరకు బ్యాంకులు కూడా ఎఫ్‌డీల్లో పెట్టుబడులను ఆకట్టుకోవడానికి ప్రత్యేక ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. రూ. 3 కోట్ల కంటే తక్కువ ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం ప్రముఖ బ్యాంక్ ఇండస్‌ఇండ్ బ్యాంక్ వడ్డీ రేట్లను పెంచింది. బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం సవరించిన రేట్లు సెప్టెంబర్ 7, 2024 నుండి అమలులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇండస్ ఇండ్ బ్యాంక్ ఎంత మేర వడ్డీ రేట్లను పెంచిందో? ఓ సారి తెలుసుకుందాం. ఇండస్ ఇండ్ బ్యాంక్ ఇప్పుడు 3.50 శాతం నుంచి 7.00 శాతం మధ్య వడ్డీని అందిస్తుంది. ఏడు రోజుల నుంచి 61 నెలల వ్యవధి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచారు. ఇండస్‌ఇండ్ బ్యాంక్ ప్రస్తుతం 1 సంవత్సరం 4 నెలల నుంచి 1 సంవత్సరం 6 నెలల లోపు వ్యవధిపై గరిష్టంగా 7.99 శాతం రాబడిని అందిస్తోంది. 7 నుండి 30 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై బ్యాంక్ 3.50 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 31 నుంచి 45 రోజుల వ్యవధి ఉన్న డిపాజిట్లపై 3.75 శాతం వడ్డీ రేటును ఇస్తోంది. ప్రస్తుతం ఇండస్‌ఇండ్ బ్యాంక్ 121 రోజుల నుంచి 180 రోజుల వ్యవధి ఉన్న డిపాజిట్లపై 5 శాతం, 46 రోజుల నుంచి 120 రోజుల వ్యవధి కలిగిన వాటిపై 4.75 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. 181 రోజుల నుంచి 210 రోజుల వరకు మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు 5.85 శాతం కాగా, 211 రోజుల నుంచి 269 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై వడ్డీ రేట్లు 6.10 శాతంగా ఉంది. 270 రోజుల నుంచి 354 రోజుల వరకు మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై బ్యాంక్ 6.35 శాతం వడ్డీ రేటును ఇస్తోంది. 355 రోజుల నుంచి 364 రోజుల వరకు 6.50 శాతం వడ్డీ రేటును చెల్లిస్తుంది. ఒక సంవత్సరం నుంచి 1 సంవత్సరం 4 నెలలు వరకు చేసిన డిపాజిట్లపై 7.75 శాతం చొప్పున వడ్డీని చెల్లిస్తుంది. ఒక సంవత్సరం 4 నెలల నుంచి 1 సంవత్సరం 6 నెలల లోపు ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఇండస్‌ఇండ్ బ్యాంక్ వడ్డీ రేటును 7.75 శాతం నుంచి 7.99 శాతానికి పెంచింది. 1 సంవత్సరం 6 నెలల నుండి 2 సంవత్సరాల వరకు మెచ్యూర్ అయ్యే వాటిపై వడ్డీ రేటును 7.75 శాతాన్ని మార్చకుండా ఉంచింది. ఇండస్‌ఇండ్ బ్యాంక్ 2 సంవత్సరాల నుండి 61 నెలల కంటే తక్కువ కాలానికి మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 7.25 శాతానికి వడ్డీ రేటు కొనసాగుతుంది. అలాగే 61 నెలల నుంచి అంతకంటే ఎక్కువ కాలవ్యవధిలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 7.00 శాతం వడ్డీ రేటుగా నిర్ణయించారు. ఇండస్ ట్యాక్స్ సేవర్ స్కీమ్‌లో అయితే మాత్రం సాధారణ ప్రజలకు 7.25 శాతం, సీనియర్ సిటిజన్‌లకు 7.75శాతం రేటును అందిస్తున్నారు.